

# పంతంగి టోల్‌గేట్‌కు తాకిన దసరా 'ట్రాఫిక్'


**రాకపోకలను సులభతరం చేసిన పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు**

చౌటుప్పల్, అక్టోబర్ 14 పభాతవార్త

హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో సోమవారం

2వ పేజీలో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 15, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## వరుస కథనాలతో..
# ఉక్కిరిబిక్కిరి

**బట్టబయలవుతున్న అక్రమాలు**

- రంగంలోకి దిగిన స్క్వాడ్ బృందాలు
- పేలుడు పదార్థాల అక్రమ నిల్వలపై కూపీ
- అక్రమార్కుల గుండెల్లో పరుగెడుతున్న రైళ్ళు









భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో కోట్లాది రూపాయల విలువ గల ఖనిజ సంపద మైనింగ్ మాఫియా చేతిలో దోపిడికు గురవుతున్న వ్యవహారాలపై వరుస కథనాలతో ప్రభాతవార్త కడిగి పారేస్తుంది. రాజధానికి సమీపంలోనే యాదాద్రి జిల్లాలో ఖనిజ సంపద పుష్కలంగా ఉండడంతో మైనింగ్ మాఫియా ఈ ప్రాంతంపై కన్నేసింది. చట్టంలోని నిబందనలను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా గత కొంతకాలంగా గుట్టలను విధ్వంసం చేస్తూ ప్రభుత్వానికి చెందాల్సి న రాయల్టీని ఎగవేయడంతో పాటు నిబంధనలను తుంగలో తొక్కుతున్న అక్రమార్కులపై ఇటీవల ప్రభాతవార్త అక్రమాల చిట్టా బాగోతాలను ఒక్కొక్కటి వెలుగులోకి తెస్తుండడంతో వాటిని నియంత్రించే నియంత్రణ మండలి అధికారులు ఎట్టకేలకు చలనం కలిగింది. ప్రధానంగా బొమ్మలరామారం మండలంలోని పేరారం, మర్యాల, రామలింగంపల్లి, పెద్దపర్వతాపురం, నాగినేనిపల్లి గ్రామాల్లో గల మైనింగ్ సంపదపై అక్రమ క్వారీల నిర్వహకులు కన్నేసి అడ్డదారిలో పేలుడు పదార్థాలను దిగుమతి చేసుకుంటూ బాంబుల మోతలతో కొండలను కరగదీస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

2 లో..




ధాన్యం, ప్రత్తి కొనుగోలు కేంద్రాలు
# ప్రారంభించాలి

- ప్రజావాణిలో 32 దరఖాస్తుల స్వీకరణ
- ప్రత్యేక అధికారులు క్షేత్ర పర్యటన చేయాలి
- ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట :

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రతి మండలంలో సన్నరకం వడ్లకి, దొడ్డురకం వడ్లకి విడివిడిగా ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని 15 రోజులలో అన్ని కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ప్రతి కొనుగోలు చేయుటకు ఏడు మిల్లులు ఏర్పాటు చేయటం జరిగిందని అన్ని మిల్లులకు సూచనలు ఇవ్వటం జరిగిందని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయటానికి

2లో...



# చల్లబడ్డ.. పల్లె పోరు

**బీసీ కుల గణన జీవో జారీ**

- ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం
- పల్లె పోరుకు మరింత సమయం
- ఈ ఏడాది డిసెంబర్ వరకు కొనసాగనున్న కుల గణన
- రిజర్వేషన్లు ఖరారు అయ్యాక జరగనున్న ఎన్నికలు

ప్రభాతవార్త, సూర్యాపేట :

గ్రామపంచాయతీ ఎన్నికలు నవంబర్, డిసెంబర్లో జరుగుతాయని వివిధ రాజకీయ పక్షాలు హడావుడి చేశాయి. ప్రభుత్వం కూడా ఎన్నికలను నిర్వహించేందుకు సుముఖంగానే ఉంది. రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఎన్నికల ముందు బీసీలకు కుల గణన నిర్వహిస్తామని ప్రభుత్వము హామీ ఇచ్చింది. ఆ తర్వాత వివిధ పార్టీలలోని బీసీలు కుల గణన జరిగిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి వినతి పత్రాలను కూడా అందజేశారు.

2 లో..

# చల్లబడ్డ పల్లెపోరు

(మొదటి పేజీ తరువాయి..)

బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళన చేపట్టారు. అన్ని పార్టీలలోనే బీసీలంతా ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించారు. కుల గణన చేయకపోతే తమ సత్తా ఏమిటో ఎన్నికల్లో చూపిస్తామని బీసీ నేతలు సవాల్ విసిరారు. రాష్ట్ర జనాభాలో 50% పైగా బీసీలు ఉన్నప్పటికి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సందర్భం ప్రకారం తమ సత్తా ఏమిటో నిరూపిస్తామని బీసీలు డంకా భజాయించి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించి బీసీల ఐక్యతను చాటారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ పార్టీల బీసీలు ఒక్క తాటిపైకి వచ్చి బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు ప్రభుత్వము బీసీ కుల గణనకు ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఉద్దేశంతో జీవో 13ను విడుదల చేశారు. బీసీల సామాజిక రాజకీయ ఆర్థిక సర్వే నిమిత్తం ఈ జీవోను ప్రభుత్వము విడుదల చేసింది. దీంతో పల్లెల్లో నెలకొన్న ఎన్నికల హడావుడి ఒక్కసారిగా చల్లబడింది. సర్వే పూర్తి కావటానికి రెండు నెలలు పైచిలుకు పట్టే అవకాశం ఉంది. డిసెంబర్ నాటికి కూడా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే పరిస్థితి కనిపించడం లేదు. డిసెంబర్ నాటికి కుల గణన పూర్తి చేసి వచ్చే జనవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే పల్లెల్లో ఎన్నికల హడావుడి తగ్గింది. రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించగా బీసిలు మాత్రం కులగనన చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టడంతో సమస్య మొదటికి వచ్చింది. బీసీలు గత కొంతకాలంగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వము బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకోక తప్పలేదు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఇందులో పెరిగిన గ్రామ పంచాయితీలు కూడా ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వము కొత్తగా కొన్ని గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసింది. నల్గొండ జిల్లాలో 31 మండలాల్లో 856 గ్రామపంచాయితీలు ఉన్నాయి. యాద్రాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లో 426 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఓటర్ల జాబితాలను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. గ్రామ పంచాయితీల పదవీ కాలము ఈ ఏడాది జనవరి 31న ముగిసింది. ఫిబ్రవరి 2న ప్రత్యేక అధికారులు బాధ్యతలను చేపట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయితీలు 9 మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గ్రామాలన్నీ సమస్యలతో సతమతమవుతున్నాయి. నిధుల కొరతతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. గ్రామాల్లో పనులు చేపట్టలేక పంచాయితీ కార్యదర్శులు సెలవులు పెట్టుకుని వెళ్తున్నారు. నిధుల కొరత అభివృద్ధికి ఆటంకంగా మారింది. మరో మూడు మాసాలు ప్రత్యేక అధికారుల పాలనలోని గ్రామ పంచాయితీలు కొనసాగే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. డిసెంబర్ నెలాఖరు నాటికి బిసి కులగనన సర్వే పూర్తిచేసి ఆ తర్వాత రిజర్వేషన్లను ప్రకటించి ప్రభుత్వము గ్రామ పంచాయితీల ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. బీసీలతో వ్యతిరేకత తెచ్చుకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టపోతామని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వము కుల గణనకు సిగ్నల్ ఇచ్చింది. లేకపోతే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో దెబ్బతినే అవకాశం ఉంది. ఈ లోపు ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆలోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలు శాసనసభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపుకు అహర్నిశలు శ్రమించారు. కనీసం స్థానిక సంస్థల్లో నైనా తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలంటే కుల గణన జరిపించాల్సిందేనని పట్టుబట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విజయం సాధించారు. ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రకారం పోటీ చేసి గెలుపొంది బీసీల శక్తి ఏమిటో నిరూపించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. వచ్చే జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ వరుస ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు జరగడంలేదు. ప్రజల నుండి కొంత వ్యతిరేకత వస్తుంది. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందరికీ వర్తించటం లేదు. అర్హులకు కూడా అందని పరిస్థితి నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ నేటికీ ప్రారంభించలేదు. గ్రామాల్లో ప్రజలు ఇళ్లకోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితులను గమనిస్తున్న ప్రభుత్వం పథకాలను అమలు చేసి ప్రజల్లోకి వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుకునేందుకు చర్యలు తీసుకుంటుంది. గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని పెంచుకోవాలని కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో ప్రయత్నిస్తుంది. గ్రామ పంచాయితీల ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ఓటర్ల జాబితాలను కూడా జరిగింది. రిజర్వేషన్లు ప్రకటించాల్సి ఉంది. ప్రభుత్వం తీసుకున్న బీసీ కుల గణన నిర్ణయంతో ఎన్నికలకు మరింత సమయం పట్టనుంది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా పొలిటికల్ హిట్ చల్లబడింది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా పొలిటికల్ హిట్ చల్లబదింది. కొంతకాలంగా ఎక్కడ చూసిన గ్రామపంచాయితీ ఎన్నికల రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పక్షాల నాయకులు చర్చించుకున్నారు. నలుగురు చేరినచోట ఎన్నికలపై చర్చ జరిగింది. బీసీ కులగననకు ప్రభుత్వము జీవో జారీ చేయడంతో ఒక్కసారిగా పల్లె సీమల్లో రాజకీయ వేడి సద్దుమణిగింది.

# వరుస కథనాలతో ఉక్కిరిబిక్కిరి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్వారీల్లో నిర్వహించిన పేలుడు పదార్థాల కారణంగా సుమారుగా నలుగురు నిండు ప్రాణాలు బలైన సంఘటనలు సైతం లేకపోలేదు. వెలుగులోకి వచ్చేటివి కొన్ని సంఘటనలే అయినప్పటికి తెర మీదకు రాకుండా గుట్టుచప్పుడుగా ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు తునమో, పణమో అప్పగించి బాధిత స్వగ్రామాలకు డెడ్‌బాడీలను పంపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోచంపల్లి మండలంలోని జూలూరు, జుబ్లక్‌పల్లి, దేశ్‌ముఖ్, పిల్లాయిపల్లి గ్రామాల్లో అక్రమ క్వారీలు రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. అనుమతి పొందేది ఒక చోట అయితే ... తవ్వేది మరో ఇతర ప్రదేశాలు కావడమే కాకుండా అటవీ శాఖకు సంబందించిన వందలాది ఎకరాల్లో విధ్వంసం సృష్టించి నిట్టనిలువునా మైనింగ్ సంపదలను గత కొంతకాలంగా దోచుకుపోతూ అనధికాలంలోనే కోట్ల రూపాయల అర్జిస్తున్నా అటు వైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారు. వాస్తవంగా అనుమతులు పొందిన మేర క్వారీలలో తవ్వకాలు జరుపుతున్నారా ... నిబంధనలను ఏమైనా విస్మరిస్తున్నారా అనే కోణంలో తనిఖీలు చేయాల్సిన అదికార యంత్రాంగం కార్యాలయాల లో నుంచి అడుగులు తీసి అటు వైపు అడుగు పెట్టలేకపోవడం వెనుక అనుమానాలు తావిస్తున్నాయి. ఇక్కడ మైనింగ్ మాఫియాదే పైచెయ్యి అన్న సందేహాలు సైతం లేకపోలేదు. ఇక్కడ పట్టపగలు నిబంధణలకు విరుద్ధంగా భూకంపాలను తలపించే తరహాలో బాంబుల మోతలు నిర్వహిస్తుండడంతో బిక్కుబిక్కు మంటూ స్థానిక ప్రజానీకం కాలం వెళ్ళదీస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. స్థానికేత రులతో క్వారీల్లో పనులు చేయిస్తుండడంతో క్రషర్, కంకర మిల్లులో జరిగే అక్రమాలు వెలుగులోకి రాకుండా అక్రమ మైనింగ్ నిర్వహకులకు కలిసి వస్తుంది. చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామంలో క్వారీల నిర్వహకులు నిబంధనలను విస్మరించడమే కాకుండా రాయల్టీని ఎగవేస్తుండడంతో కళ్లకు కట్టినట్లు వార్త కథనాల్లో సమగ్ర వివరాలు వెలుగులోకి తెస్తుండడంతో సోమవారం రాష్ట్ర ఖనిజ సంపద డిప్యూటీ డైరెక్టర్ స్థానిక జిల్లా అధికారులకు సమగ్రమైన విచారణ జరిపి నివేదిక సమర్పించాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు అనుమతులు పొంది క్వారీలు నిర్వహిస్తున్న క్వారీల నిర్వహకులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని చెల్లించకుండా నిలుపుదల చేయడంతో జిల్లాలో కోట్లాది రూపాయల బకాయి రాయల్టీలు పేరుకుపోతు న్నాయి. ఇదిలా ఉండగా ... క్షేత్రస్థాయిలో నిబంధనలను విస్మరిస్తున్న క్వారీల అక్రమాల బాగోతాలపై కూపీ లాగేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు, డీజీపీఎస్, ఈటీఎస్ సర్వేలతో తనిఖీలు చేపట్టడంతో ఎక్కడ తమ అక్రమాల బండారం బయట పడుతుందోనని దొడ్డిదారిన రాజీ కుదుర్చుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ప్రధానంగా ఈ వ్యవహారం పెద్దపర్వతాపురం, నాగినేనిపల్లి, రామలింగంపల్లి, దేశ్‌ముఖ్, పిల్లాయిపల్లి, మల్కాపురం, తదితర గ్రామాల్లో క్వారీలు నిర్వహించే నిర్వహకులు జిల్లా అధికారుల నుంచి జరిగే తనిఖీలను నిలువరించేందుకు సామ, ధాన, దండోపాయాలను ప్రయోగిస్తున్నట్లు విశ్వస నీయంగా తెలిసింది. ఏమైనప్పటికి కోట్లాది రూపాయల విలువ చేసే మైనింగ్ సంపదను దోచుకుపోతూ నిబంధనలను విస్మరిస్తున్న అక్రమార్కులపై కూపీ లాగేందుకు విజిలెన్స్ శాఖ రంగంలోకి దిగింది.

గత రెండు రోజులుగా బొమ్మలరామారం, పోచంపల్లి, చౌటుప్పల్, తుర్కపల్లి మండలాల్లో కొనసాగుతున్న క్వారీల్లో ఎటువంటి నిబందనలను ఉల్లంగిస్తున్నారో, పేలుడులకు ఎక్కడి నుంచి పేలుడు పదార్థాలను ఎలా ఎవరి ద్వారా దిగుమతి చేసుకుంటున్నా రన్న కోణంలో ప్రత్యేక దృష్టి సారించి కూపీ లాగుతున్నారు. ఇదిలా ఉండగా ... కొండలను పిండి చేస్తున్న మైనింగ్ మాఫియా రిజర్వ్ ఫారెస్టు ఏరియాలో ఉన్న భూములను సైతం వదలకుండా విధ్వంసం చేస్తున్న అటవీ శాఖ అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల అనేక అనుమానాలు తావిస్తున్నాయి.

మరో రెండు రోజుల్లో క్షేత్రస్థాయిలో జరిగిన అక్రమాలపై టాస్క్‌ఫోర్స్ బృందాలు వెలికి తీసే పనిలో నిమగ్నకావడంతో దొడ్డిదారిన పేలుడు పదార్థాలను దిగుమతి చేసుకుంటూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతు న్నాయి. రాష్ట్ర స్థాయి ఖనిజ అభివృద్ధి శాఖ అధికారుల ప్రత్యేక బృందాలు రాకుండా కొంతమంది క్వారీ నిర్వహకులు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో జిల్లాలోని కొంతమంది నేతలను ఆశ్రయించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం.

ఏది ఏమైనప్పటికి గత కొంతకాలంగా ప్రభుత్వానికి చెందాల్సిన రాయల్టీని ఎగవేయడంతో పాటు

ప్రకృతి రమణీయతను దెబ్బతీస్తూ అందిన కాడికి ఖనిజ సంపదను దోచుకుపోతున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించడంతో పాటు అందుకు కారకులైన శాఖల అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఖనిజ అభివృద్ధి సంస్థకు అందినట్లు సమాచారం.

# ధాన్యం, ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు చూడాలని తెలిపారు. జిల్లాలో ఎక్కువ వ్యసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కాబట్టి అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని ఏమైనా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ ఆదేశించారు. తేమ కొలిచే యంత్రాలు, పాడి క్లినర్స్‌లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో కనీస మౌళిక వసతులు, టార్పలీన్ పట్టాలు ఏర్పాటు చేయాలని డిఆర్‌డిఎపిడికి సూచించారు. మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలకి సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తూ మండల స్థాయి బృందాలతో కలిసి ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు అందించాలని తెలిపారు. అలాగే ప్రత్యేక అధికారులు మండలాలలో, గ్రామాలలో వారంలో రెండు రోజులు పర్యటనలు చేస్తూ అభివృద్ధి పనులు, శానిటేషన్ హెల్త్, పాఠశాలలుకి సంబంధించిన పనులపై నివేదికలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయుటకు జిఓ విడుదల చేసిందని గ్రామాలలో మున్సిపాల్టీలలో త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు కింద నియోజకవర్గానికి ఒక్క గ్రామం, ఒక్క వార్డు సర్వే పూర్తిచేసి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయటం జరుగుతుందని మిగిలిన గ్రామాలలో కూడా త్వరలో సర్వే జరుగుతుంది కాబట్టి అధికారులు జిల్లా మొత్తానికి సర్వేకి సంబంధించి ప్రణాళికలు యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ పరిష్కరించాలని అన్నారు. తహసీల్దార్లు అందరూ ఎస్ఎస్ఆర్, స్పెషల్ క్యాంపెనింగ్ డేస్ నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దసరా పండుగ సెలవులు పూర్తి అయి మరల రెసిడెన్సీయల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ప్రారంభం అవుతాయి కాబట్టి జిల్లా సంక్షేమ అధికారులు పరిశీలించి రెసిడెన్సియల్ పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. నేటి ప్రజావాణిలో భూసమస్యలకి సంబంధించి 9 దరఖాస్తులు, జిల్లా పంచాయతీ అధికారికి 6, డిఆర్‌డిఎకి 3 దరఖాస్తులు, వ్యవసాయ శాఖకి 3, దరఖాస్తులు, డిడబ్ల్యూఓకి 2 దరఖాస్తులు, ఇతర శాఖలకి సంబంధించి 9 దరఖాస్తులు, మొత్తం 32 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు జిల్లాకలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి వివి. అప్పారావు, డిపిఓ నారాయణరెడ్డి, డియంహెచ్ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డిసిఓ పద్మ, డిఎఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు శంకర్, లత జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి టోల్‌గేట్‌కు తాకిన దసరా 'ట్రాఫిక్'

(మొదటి పేజీ తరువాయి..)



కిటకిటలాడింది. కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపోయాయి. గంటలు గడిస్తే తప్పా టోల్ గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయింది. దసరా పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాచలం జిల్లాలతో పాటు సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ప్రత్యేక వాహనాలను తీసుకుని స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. ఈ నెల 12ర విజయ దశమి వేడుకలను పూర్తి చేసుకుని తిరిగి సోమవారం తెలంగాణ జిల్లాలతో పాటు ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు. హైద్రాబాద్ నుంచి తెల్లవారుజాము నుంచే వాహణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. టోల్ ప్లాజా వద్ద సోమవారం తెల్లవారు జాము నుంచే విజయవాడ, నల్లగొండ వైపు నుంచి హైద్రాబాద్ వైపుకు భారీ ఎత్తున వాహనాలను వెల్లడం ఆరంభమయ్యాయి. ఉదయం 5 గంటల నుంచి టోల్ ప్లాజా వద్ద ఫాస్టాగ్‌లు సిరిగ్గా పనిచేయకపోవడంతో వాహన దారులు కొంత జాప్యం చోటు చేసుకుంది. పండుగ కోసం స్వగ్రామాలకు వెళ్లిన ప్రయాణికులంతా రహదారిపై పిల్లలతో నానా ఇక్కట్లకు గురయ్యారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుని పట్టణంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు.

## కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 14:

ఈనెల 18వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెవ్వుని సీతారాములు పిలుపునిచ్చారు. సోమవారం హాలియా లో సంఘంన వారోత్సవాల కరపత్రాలను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం 67 ఏళ్ల ప్రయాణం లో సాధించిన విజయాలను తెలంగాణ రాష్ట్రంలో ఈపది సంవత్సరాల కాలంలో సంఘం చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకొని భవిష్యత్ తరాలకు బాటలు వేసేందుకు ఈనెల 18న ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి, సాగర్ నియోజకవర్గం నుంచి



కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వేముకొండ పుల్లయ్య, బొద్దు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సైదులు, అధ్యక్షులు కాట్నం యాదగిరి, సభ్యులు కాసాని సత్తయ్య, కాట్నం పరమేష్, యాదగిరి, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 14:



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సీఐ అర్కప్లి అంజనేయులు అన్నారు. దసరా పండుగ సందర్భంగా అనుముల మండలం పేరూరు గ్రామంలో క్రికెట్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఒక సిస్టమెటిక్‌తో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. చదువుతో పాటు క్రీడలు ఆరోగ్యానికి ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఐ. పసుల శోభన్‌బాబు, రాయనబోయిన రాంబాబు, గోపనబోయిన రామలింగయ్య, పసుల పురుషోత్తం, బుడిత పర్వతాలు, బైర శ్రీకాంత్, యడవల్లి నాగరాజు, యడవల్లి శంకర్, గంటెకంపు రాజు, షేక్ మగ్బూల్, నాగ సైదులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారికి సత్కారం

చిలుకూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త :



చిలుకూరు మండలంలోని వివిధ గ్రామాలలోని యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డిఎన్ భవన్‌లో సోమవారం చాలువాలు కప్పి పూలమాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు గన్నా చంద్రశేఖర్ హజరై మాట్లాడారు. జీవితంలో పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది ఉండదని ఉద్యోగం సాధించిన వారు కన్న తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యకమంలో వీరారెడ్డి, హుసేన్, కొండా వెంకయ్య, యడవెల్లి పుల్లారావు, ఎస్‌కె సాహెబల్లి, నాగిరెడ్డి, పిలుట్ల కనకయ్య, వడ్డెపల్లి కోటేష్,కన్నం సాహెబ్, ఆంజనేయులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.50,000 రూపాయల చోరీ

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పోతాయిగడ్డ కున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదుట బైక్ కవర్లో 50వేలు పెట్టి బ్యాంకులోకి వెళ్లి వచ్చేసరికి 50వేలు గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించారు. బాధితుడు పొడిచేడు గ్రామానికి చెందిన వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు సిసి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నాడు తెలిపారు.

## భద్రయ్య ఆశయాలను ముందుకు తీసుకెల్లాలి

చిలుకూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త :



పేదల పెన్నిధి ప్రజాసేవకుడు అమరజీవి కామ్రేడ్ తాళ్లూరి భద్రయ్య ఆశయాలను ముందుకు తీసుకపోదామని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం తాళ్లూరి భద్రయ్య 19వ వర్ధంతిని బేతవోలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కార్యలయం నుండి ర్యాలీగా బయలుదేరి భద్రయ్య కాలనీలో ఉన్న ఆయన స్థూపానికి పూలమాలలు వేచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండవ వెంకటేశ్వర్లు, కాంపాటి వెంకటయ్య, రెమిడాల రాజు, పొరండ్ల ఉపేందర్, తాళ్లూరి రామారావు, పెదమల్లయ్య, తాళ్లూరి వెంకటయ్య, వినోద్, టిఆర్ఎస్ నాయకులు అక్కినపల్లి జానకిరామపారి, తాళ్లూరి శ్రీను, యగ్గడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌కు బైక్ ఢీకొని యువకుడు మృతి

మోతె,14అక్టోబర్,ప్రభాతవార్త:

డివైడర్‌కు బైక్ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో హుస్సేనా బాద్ గ్రామ సమీపంలో 365 బిబి జాతీయ రహదారిలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చివ్వెంల మండలంలోని సూర్యానగర్ తండాకు చెందిన జటోతు వీరన్న(21) సోమవారం తెల్లవారు జాముల పల్సర్ బైక్‌పై కూసుమంచి మండలం లో గుర్వాయిగూడెంలోని తన పెద్దనాన్న ఇంటికి వెళుతుండగా,హుస్సేనాబాద్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి వేగంగా డివైడర్‌ను ఢీకొనడంతో వీరన్నకు బలమైన గాయాలు అయి అక్కడికక్కడే



మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి తండ్రి జటోతు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మోతె ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.

## నూతన ఉపాధ్యాయులకు అభినందన సత్కారం

మోత్కూర్ ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన 2004 డీఎస్సీ పరీక్షల్లో విజయం సాధించిన మోత్కూర్ మండల కేంద్రానికి చెందిన అన్నెపు క్రాంతి ఎన్నారం ఉమేష్ చంద్ర చిప్పలపల్లి శోభారాణి ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అన్నారం సత్తయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, అంకిత భావం వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని నూతన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుసుక సోమేశ్వర్, సుబ్రహ్మణ్య శర్మ, దర్శనం వెంకన్న, తౌర ఉప్పలయ్య, దడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపాటుకు మహిళ మృతి

నడిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త :



మండలంలోని నడిగూడెం గ్రామ వెలుపల సోమవారం పిడుగుపాటుకు మహిళ మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన మామిడి వెంకటరమణ (28) బంతిపూల తోటలో పనిచేస్తున్నారు. అకస్మాత్తుగా వర్షం, ఉరుములు, మెరుపులు ప్రారంభమయ్యాయి. చెట్టు కిందకు వచ్చి కూర్చున్న క్రమంలో పిడుగుపాటుకు సదరు మహిళ అక్కడిక్కడే మృతిచెందారు. మృతురాలితో పాటు మరొక మహిళ పద్మ అక్కడే నిలబడి ఉండగా పిడుగుపాటుకు గాయపడింది. చికిత్స నిమిత్తం పద్మను ఖమ్మం తరలించారు. ఆర్డై గోపాలకృష్ణ, ఎస్సై అజయ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. జరిగిన సంఘటనను విచారణ జరిపి వివరాలను నమోదు చేసుకున్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

చౌటుప్పల్, అక్టోబర్ 14 పభాతవార్త



చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామ శివారులో లభ్యమైన గుర్తు తెలియని సుమారు 45 సం.రాల వయస్సు గల మగ వ్యక్తి హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీస్ ఇన్స్పెక్టర్ జి.మన్మధకుమార్ తెలిపారు. లక్కారంలోని జాతీయ రహదారి పక్కనే గల బ్రిడ్జ్ వద్ద అనారోగ్య సమస్యలతో పడిఉన్న గుర్తు తెలియని మగ వ్యక్తిని చుట్టు పక్కల వాల్లు చూసి 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడు లావుగా, తెలుపు, నలుపు రంగుతో చింపిరి జుట్టు, గడ్డం, నలుపు రంగు తల వెంట్రుకలతో సుమారు 5.8 ఫీట్ల ఎత్తు, చామన్ ఛాయ రంగు కలిగి ఉన్నాడన్నారు. మృతుడు నీలం రంగు బనియన్, బ్రౌన్ కలర్ ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడని, గుర్తు తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## జటావత్ రవినాయక్‌ను పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

పెద్దవూర, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోని చింతపల్లి తండాకు చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవినాయక్ మాతృమూర్తి జమా 2 ఇటీవల మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, ఇస్లావత్ రాంచందర్ నాయక్, రెగట్టె మల్లికార్జున్‌రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డిలు పరామర్శించారు. వారి వెంట ఒంటెద్దు నర్సింహారెడ్డి, గోనే వివేకరావు, కేవీ రామారావు, సుందర్ రెడ్డి, నద్ది లింగయ్య, రావుల శ్రీను, లక్ష్మణ్ నాయక్, ఫణీంద్ర నాయక్, రమేష్, మల్లికార్జున్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ సాయిబాబాకు అసలైన నివాళి

**కోదాడ ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణకు ప్రజాస్వామిక వాదులు నడుంబించాలని అదే ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి అని పిడిఎస్‌యు పూర్వ విద్యార్థినేతలు రాయపూడి చిన్ని బంగారు నాగమణి పందిరి నాగిరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎన్ఎస్ కళాశాలలో మానవ హక్కుల నేత ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాయిబాబా మరణం ముమ్మాటికి రాజ్యం చేసిన హత్య అన్నారు. రాజ్యాన్ని కూల్చేందుకు కుట్రపన్నారనే అభియోగంతో సాయిబాబాను జైలుకు పంపినప్పటికీ ఆయన నిర్దోషి అని న్యాయస్థానం విడుదల చేసిందన్నారు. 10 సంవత్సరాలు 90 శాతం అంగవైకల్యంతో ఉన్న ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించక పోవడంతో అనారోగ్యం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన ప్రతి పౌరుడిపై అర్బన్ నక్సలైట్ అనే ముద్ర వేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జైలుకు పంపించడం పరిపాటయింది అన్నారు. పీడిత ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు స్పందించిన మానవతావాది సాయిబాబా అని కొనియాడారు. జైలు జీవితం గడిపినప్పుడు అనారోగ్యంతో ఉన్న



సాయిబాబాకు చికిత్స కూడా కరువైందని, అందుకే విడుదలైన 10 నెలలకే కన్నుమూశారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర హక్కులకు భంగం కలుగుతున్న నేటి పరిస్థితిలో వామపక్ష ప్రజాస్వామ్యవాదులు ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రామ నరసయ్య, మస్తాన్, కోటయ్య, హరికిషన్ రావు, బడుగుల సైదులు, ఉదయగిరి, వి.నరసింహారావు, రాయపూడి వెంకటనారాయణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## అమలుకు నోచని వాగ్ధానాలు

**నడిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త :**

రైతు రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని రోజుకో మాట మార్చుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడడం న్యాయం కాదని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ... ఆరంభం శూరత్వమే తప్పా అమలు జరగడం లేదని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని, రుణమాఫీపై నిలకడ లేని మాటలు మాట్లాడవద్దని అన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం రుణమాఫీ పైకాన్ని రైతుల ఖాతాల్లో అప్పు తెచ్చి వేస్తామనడం ప్రభుత్వ దివాలాకోర్ తనానికి నిదర్శనమన్నారు. వెంటనే రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని వెంకటేశ్వరరావు కోరారు.

## తెగుళ్ళ నివారణకు సూచనలు ఇవ్వాలి

**నడిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త :**



మండలంలో వరిపైర్లకు తెగుళ్ళు సోకి రైతులు నష్టపోతున్నందున వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నర్సింహారావు కోరారు. వాతావరణంలో మార్పుతో వరికి తాటాకు తెగులు, సోకి రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో సందర్శించి తెగుళ్ళు అదుపులోకి వచ్చేలా రైతులకు, సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలుసైతం పర్యటించాలన్నారు. లేనిపక్షంలో వేలరూపాయలు పెట్టిన పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని అన్నారు. తాటాకు తెగుళ్ళ నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేసినప్పటికి అదుపులోకి రావడం లేదని, పెట్టుబడి పెరుగుతుందని అన్నారు.

## హరిహర సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

**కోదాడ ప్రభాతవార్త:**



కోదాడ హరిహరి సేవాసమితి నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మంత్రి ప్రగడ శ్రీధర్‌ను ఎన్నుకున్నారు. సోమవారం పట్టణం లోని సర్వేబ్రహ్మన సంఘ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ పదవిలో ఆయన రెండు సంవత్సరాలు కొనసాగనున్నారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షులుగా శ్రీ వారణాసి రామమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎంవీఆర్ఎస్ శర్మ, కోశాధికారిగా సిహెచ్.కృష్ణమాచార్యులు, కార్యవర్గ సభ్యులుగా జె.నాగేంద్ర శాస్త్రి, ఎంవీఎస్ శాస్త్రి, ద్రోణ హనుమద్రామ శాస్త్రి, ఎన్‌సిహెచ్ రాము, కోట్ర వివేక్‌లు ఎన్నికయ్యారు.

## ఈదురుగాలులకు నేలకొరుగుతున్న పంట పొలాలు

-కంటతడి పెడుతున్న కౌలు రైతులు

**మునగాల ప్రభాతవార్త:**



ఈదురు గాలులకు నేలకొరుగుతున్న పంట పొలాలతో కంటతడి పెడుతున్న కౌలు రైతుల సంఘటన మునగాల మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల మండలంలో గతంలో రైతులు పొలాలు సేద్యం చేశారు. ఇటీవల కాలంలో కౌవులు దారులు భారీగా పెరగడంతో పంట పొలాలు చేయడంలో రైతులు వెనకంజ వేస్తున్నారు. దీంతో కౌలుదారులే రైతులకు ముందస్తు కౌలు ఒప్పదం కుదురుచుకొని ఇవ్వడంతో ప్రకృతి వైపరీత్యాలకు కౌలు రైతులు దిగులు చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో కూలీలు దొరక్క నాట్ల సమయంలో ఇబ్బందులు పడి పలు పాటలు ఎదుర్కొన్నారు. వాతావరణా అనుకూలత లేక సతమతమైన రైతులు పంటను అటుపోటులు ఎదుర్కొంటూ కోత సమయానికి తీసుకొచ్చినప్పటికీ తీరా కోతకు వచ్చిన దశలో ఈదురుగాలితో పొలం నేలమట్టం జరిగింది. ఇప్పటికి సుమారు 1000-1500 ఎకరాల రైతులు కౌలు దారులే పంట పొలాలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఒక పక్క పెట్టుబడులు మరోపక్క ప్రకృతి వైపరీత్యాలతో దిగుబడిపై దిగులు చెందాల్సిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకునే విధంగా పంట నష్టంపై పరిహారం వారికి అందేలా చూడాలని పలు రైతులు కోరుతున్నారు.

## జీవో రద్దుకు డిమాండ్

**నడిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త :**

ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో 7374 రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా ఉన్నందున వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు వేసి అబాసుపాలు అయిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు కూడా చోటుచేసుకున్నాయని అన్నారు. తిరిగి ఇందిరమ్మ కమిటీలను పునరుద్ధరించకపోవడం సరైంది కాదని అన్నారు. రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో గ్రామీణ ప్రాంతాలలో బీపీఎల్ కుటుంబాలకు పక్కా ఇండ్ల మంజూరుకు ఎంపిక గ్రామసభల ద్వారానే గుర్తించాలని, పొందుపరచడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం సదరు విధానాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులను కమిటీలో ప్రాధాన్యత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని అన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకం అన్నారు. గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగదని అన్నారు. జీవో రద్దు చేసి గ్రామ పంచాయతీ పాలక వర్గాలకే ఇండ్ల మంజూరు సిఫార్సు చేసే అధికారం ఇవ్వాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు కోదాడ క్రికెట్ క్రీడాకారులు ఎంపిక

**కోదాడ ప్రభాతవార్త:**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే 68వ రాష్ట్ర స్థాయి క్రికెట్ అండర్ 14 టోర్నమెంట్‌లో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు సందేశి రీత్విక్, ధరావత్ ఈశ్వర్ ఎంపికైనట్లు కోచ్ సిద్దిక్ సోమవారం తెలిపారు. వీరు 8 నెలలుగా కోదాడ క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నారు. సందేశీ రిత్విక్ జయ స్కూల్‌లో 9వ తరగతి, ధారావత్ ఈశ్వర్ హోలీ ఫ్యామిలీ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నారు. జోగులాంబ గద్వాల్ వేదికగా అక్టోబర్ 15, 16, 17, 18 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరు ఎంపికైన సందర్భంగా మండల విద్యాధికారి సలీం షరీఫ్, కోదాడ క్రికెట్ అకాడమీ ప్రెసిడెంట్ డాక్టర్ కొత్తపల్లి సురేష్, ఖజమీయ, దుర్గయ్య, సురేష్, జబ్బర్, నాయిని నాగేశ్వర్ రావు, శ్రీకాంత్, నాయిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త :**

పేదలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోచన పథకాన్ని ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలుగా ఉచితంగా రేషన్‌బియ్యం పంపిణీ చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు కోరారు. మరో నాలుగు సంవత్సరాలు ఉచిత బియ్యాన్ని అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నప్పటికి పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా బియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆహార భద్రత కార్డులకు కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. పేదలకు బలవర్ధకమైన బియ్యం పంపిణీ మరో నాలుగు సంవత్సరాలు కొనసాగనున్నందున వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉపాధ్యాయులతోనే సమాజ మార్పు

**మునగాల ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులతోనే సమాజ మార్పు మొదలవుతుందని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ రిజల్ట్‌లో మునగాల గ్రామంలో టీచర్ ఉద్యోగాలు పొందిన నూతన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. ఉపాధ్యాయుడు సమాజంలోని అన్ని వృత్తులను తయారు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తాడన్నారు. గ్రామంలోని నూతన ఉద్యోగులను ప్రోత్సహించడంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు వెంకటరెడ్డి స్థానిక గ్రంధాలయంలో ఈ సన్మానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సన్మానాలు ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు. నూతన బాధ్యతలు తీసుకోబోతున్న ఉపాధ్యాయులు వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. సన్మాన గ్రహీతలుగా దినేష్ అమూల్య శిరీష అనూషలను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓరుగంటి రవి, గ్రంధాలయ అధికారి లలితాదేవి, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్, తాటికొండ శ్రీనివాస్, సామాజిక కార్యకర్త గంధం సైదులు, కాసర్ల వెంకట్ పాల్గొన్నారు.



## ప్రజలు అందించిన దరఖాస్తుల

# పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హోలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమస్యల వినతులు స్వీకరించారు. సమస్య పరిష్కారానికి ప్రజలు అందజేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ మాట్లాడుతూ...ప్రజావాణిలో ప్రజలు అందించిన సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారుల కృషి చేయాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 36 వివిధ రకాల దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ అందచేసిన దరఖాస్తులు కొన్ని భూపాలపల్లి మండలం, జంగేడు గ్రామానికి చెందిన పైడిపాల సుధాకర్ తండ్రి రాజీరు తాను దివ్యాన్గుడనని మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టరన మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయాలని సంక్షేమ అధికారి చిన్నయ్యనే అదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ అధికారి చిన్నయ్య సుధాకర్‌కు మూడు చక్రాల సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ జిల్లా కలెక్టరన గారు తక్షణమే స్పందించి మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయడం వల్ల ధన్యవాదాలు తెలిపారు. ఎటు వెళ్ళాలన్నా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తన పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టరన గరు వెంటనే మూడు చక్రాల సైకిల్ మంజురు చేసారని ఎటైనా వెళ్ళేందుకు ఇబ్బంది తీరిందని సంతోషం వ్యక్తం చేశారు. జూకల్ల గ్రామం, చిట్యాల మండలానికి చెందిన కంది మాధవరెడ్డి జూకల్ల గ్రామ శివారు సర్వేనంబర్ 55లో ఎస్ఆర్ఎస్పి కెనాల్ నీటి కుంట భూమి 5.20 ఎకరాలు ఉందని, అట్టి నీటి కుంట నుండి అక్రమంగా వేసిన పైపులైన్ ద్వారా నీటిని సొంత అవసరాలకు వినియోగిస్తున్నారని, దీని వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉందని పేర్కొంటు అట్టి క్వారీ భూమి ఎస్ఆర్ఎస్పికి చెందినది మోటర్లు తొలగించి అట్టి భూమికి సూచికలు బోర్డ్ ఏర్పాటు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఇరిగేషన్ ఈఈకి ఎండార్స్మెంట్ చేశారు. చిట్యాల మండలం, గోపాలపూర్ గ్రామానికి చెందిన శ్రీరామోజు శ్రీనాథ్ మాచినిపర్తి గ్రామ శివారులో, వెంకటేశ్వర్లు పల్లెలో 315 సర్వే నంబర్లులో భూమి కలదని, వర్షాకాలంలో ఎగువ నుండి వచ్చే వరద నీరు వెళ్లకుండా చేయడ వల్ల తన 3 ఎకరాల భూమిలో పంట నష్టం జరుగుతున్నదని విచారణ చేపట్టి నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం, మోరీలను పూడ్చడం జరిగిందని సమస్య పరిశీలించాలని చేసిన దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్మెంట్ చేశారు. భూపాలపల్లి మండలానికి చెందిన ఎం రాజు, ఎం పూర్ణ చందర్‌లు అక్షర ఫెసిలిటీస్ అండ్ మేనేజ్మెంట్ కాంట్రాక్టర్ కలెక్టర్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సెక్యూరిటి గార్డ్స్ ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించి లక్ష రూపాయలు తీసుకున్నారని, 5 నెలలు పనిచేయించుకొని జీతాలు ఇవ్వకుండా నాకు కాంట్రాక్టు రాలేదని ఆఫీస్ నుండి వెల్లగొట్టారని తాము చెల్లించిన డబ్బులు మరియు జీతాలు ఇప్పించాలని చేసిన దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు కొరకు జిల్లా విద్యాశాఖాధికారికి ఎండార్స్మెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్‌లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ మేకర్స్ ఉత్సహంగా పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసులు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి(3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదిలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్‌డ్రైవ్ ద్వారా, 10ఎక్స్8 సైజ్ ఫోటోలను పోలీస్ పీఆర్ఓకు అందజేయాలన్నారు. పోటీలకు నిమినేషన్లు పంపించే ఔత్సహికులు...

**-మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు,**

**-అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన**

**-ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను,**

**-సైబర్ నేరాలు ఈవ్టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల సేవనం వాటి అనర్థాలు**

లాంటి అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు,



షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 20వ తారీఖు లోపు జిల్లా పోలీసు కార్యాలయంలోని పీఆర్ఓ ఆఫీస్ నందు ఇవ్వాల్సి వుంటుందని, జిల్లా స్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన ఫోటోలను షార్ట్ ఫిల్మ్‌లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని,మరిన్ని వివరాల కోసం 87126 58164 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

# అద్దె కోసం తాళాలు వేసేందుకు సిద్ధం

*గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని మర్రిమిట్ట శివారులో మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయం నిర్వహిస్తున్న భవన సముదాయానికి ప్రభుత్వం నుండి అద్దె చెల్లింపులు జరగడంలేదని ఆరోపిస్తూ ఆ భవనసముదాయ యజమాని గదులకు తాళాలు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు గురుకుల విద్యాలయాలు నిర్వహిస్తున్న ప్రైవేటు భవనాలకు నెలవారీ అద్దె చెల్లింపులు నెలల తరబడిగా చెల్లించనందున భవన సముదాయాలకు తాళాలు వేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాలయ ప్రైవేటు భవన యాజమాన్య సంఘం నిర్ణయించిన నేపథ్యంలో ఎంజెపి గురుకులం నిర్వహిస్తున్న తమ స్వంత భవన సముదాయానికి కూడా తాళాలు వేయనున్నట్లు భవన యజమాని మోత్కూరి నితిన్ తెలిపారు. తమకు పది నెలల అద్దె రావాల్సి ఉందని తెలిపారు. అద్దె చెల్లింపు తర్వాత తిరిగి తాళాలు తీస్తామని ఈ విషయంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమకు సహకరించాలని నితిన్ విజ్ఞప్తి చేసారు.

# వార్త కథనానికి స్పందన

*ములుగు జిల్లా క్రైం, ప్రభాతవార్త :*

సోమవారం వార్త దినపత్రికలో గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం ఇదేనా...? అని ప్రచురితమైన కథనానికి స్థానిక గ్రామ పంచాయతీ అధికారి తమ పంచాయతీ సిబ్బందితో కలిసి రంగాపూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు మద్యం సేవించి వదిలేసిన సీసాలను ఏరివేసి ఆ



పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఆశ్రమ పాఠశాల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవించి విచక్షణరహితంగా మద్యం సీసాలను ఆశ్రమ పాఠశాల వద్ద పడేసిపోయిన సంఘటన ఆదివారం జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన సంగతి పాఠకులకు విధితమే... సరస్వతి నిలయంలో మందు బాబులు తాగి చిందులేసి వదిలేసిన సీసాలు ఏరివేస్తే సరిపోదని గ్రామస్తులంటున్నారు. మళ్లీ






ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మామూళ్ల మత్తులో మునిగి బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారుల తీరు మారకపోతే ఇటువంటగి సంఘటనలు ములుగు జిల్లాలో ప్రతిరోజు ఎక్కడో ఒక చోట కనబడుతూనే ఉంటాయని ప్రజలు అంటున్నారు. అనేక రోజులుగా మందు బాబులకి అడ్డాగా మారిన ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆకతాయిలు మద్యం సేవించడానికి ప్రథమ కారణం బెల్టు షాపులు గల్లీ గల్లీకి ఒకటి ఉండటమే కారణమని స్థానిక మహిళలు ఆరోపణలకు ఎక్సైజ్‌శాఖ అధికార యంత్రాంగం సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

**చండూరు రూరల్,13అక్టోబర్,ప్రభాతవార్త:**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో చండూరు మండలంలో గల బంగారిగడ్డ గ్రామభివృద్ధి కమిటీ ఎన్నుకోటం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 65 కోట్లు లింకు రోడ్లు మంజూరు చేయించడం, అదేవిదంగా చండూరు మున్సిపాలిటీలో జరిగే పనుల కోసం సంబంధిత కాంట్రాక్టుకు బిల్లు ఇప్పించి పనులు ప్రారంభించేలా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజి మండల అధ్యక్షుడు పల్లె



వెంకన్న, గుండ్రపల్లి మాజి సర్పంచ్ భూతరాజ్ ఆంజనేయులు, గొల్లగూడెం మాజి సర్పంచ్ సాపిడి రాములు, కస్తాల మాజి సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, మాజి ఎంపిటిసి ఇరిగి రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బోయపల్లి రాములు, సుంకరి నరసింహా, తదితరులు పాల్గొన్నారు.




# దేవాలయ నిర్మాణానికి విరాళం

**మర్రిగూడ,14అక్టోబర్,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలో శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి విరాళంగా ఆదే గ్రామానికి చెందిన పులిమామిడి నర్సిరెడ్డి ,ఏడుదొడ్ల కృష్ణారెడ్డి 55వేల రూపాయలు, రాందాస్ శ్రీనివాస్ 10వేల రూపాయలను సోమవారం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

# బేగంపేటలో కుమారి కీర్తి సహస్త్ర నృత్య ప్రదర్శన

### -నగదు పురస్కారంతో సత్కరించిన జెల్ల పరమేష్

**రాజాపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త :**



హరేరామ హరే కృష్ణ భక్త బృందం అధ్యక్షుడు చెడదీపు సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం కుమారి కీర్తి సహస్త్ర నృత్య ప్రదర్శన జరిగింది. ముందుగా గణపతి నృత్య గీతికతో మొదలుపెట్టి ఐదు నృత్య గీతాలకు తాను చేసిన అభినయ నృత్యం ఒక గంట పాటు చూపరులను కట్టిపడేసింది. హైదరాబాద్‌కు చెందిన కుమారి సహస్త్ర తల్లిదండ్రులు వాడపల్లి శ్రీనివాస్ చైతన్యలు. ప్రస్తుతం ఎనిమిదవ తరగతి చదువుతున్న కీర్తి సహస్ర గురువు శోభారాణి, కుమారి కీర్తి సహస్ర భారతి విద్యపీట్ పూనే వారి నుండి భరతనాట్యం ఫౌండేషన్ కోర్సును కూడా పూర్తి చేసింది. చాలా వరకు రవీంద్రభారతి, బిర్లా ఆడిటోరియం, హరిహర కళాభవన్, ఎన్టీఆరన కళామందిర్ తిరుపతిలోని మహతి ఆడిటోరియం వంటి కళాక్షేత్రాలలో నృత్య ప్రదర్శనలు చేశారు. ఆమె ప్రదర్శనలకు ఉగాది నర్తనబాల పురస్కార్ అవార్డు, నృత్య తరంగిణి అవార్డు, అభినవ నర్తకి అవార్డుతో పాటు ఐసిఎండిఎ వారు వెంట పథకంతో సత్కరించారు.

**జెల్ల పరమేష్ నగదుతో సత్కారం :**
పెద్ద పెద్ద కళా క్షేత్రాలలో ప్రదర్శనలు ఇచ్చి మారుమూల గ్రామమైన బేగంపేటలో నృత్య ప్రదర్శన ఇచ్చినందుకు గ్రామంలోని ప్రముఖ సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ నగదు పురస్కారంతో సత్కరించారు. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు బేగంపేట మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హరే రామ హరే కృష్ణ బక్త బృందం సభ్యులు వీరయ్య, బాలరాజు, రామచంద్రం, నిర్మల, శ్రావణి, కవిత, కావ్య, అంబా బాయ్, శ్రీదేవి, భారతమ్మ, ఉమతో పాటు దుర్గా యూత్ అసోసియేషన్ సభ్యులు సాకినాల రాజు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆర్థికసాయం

**తుంగతుర్తి 14 ప్రభాతవార్త**
తుంగతుర్తి మండల కేంద్రంలో తూర్పు బజారుకు చెందిన శివాలయం పూజారి పాలకుర్తి వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై మరణించాడు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ పదివేల రూపాయల ఆర్థికసాయం పంపించగా సోమవారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుణిగంటి సంతోష్, తడకమల్ల రవికుమార్, బొంకూరి మల్లేష్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బాల్యస్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చండూరు,14అక్టోబర్,ప్రభాతవార్త:**



చండూరు పట్టణానికి చెందిన చెరుపల్లి రాజు గుండెపోటుతో ఆకస్మికంగా ఇటీవల మరణించారు. ఆయన కుటుంబానికి బాల్య స్నేహితులు సోమవారం 31,500 రూపాయల ఆర్థిక సహకారం అందించారు. పత్రికా విలేకరిగా, చండూరు గ్రంథాలయ నిర్వాహకుడిగా రాజు పలుసేవలు అందించారు. 1989-91 బ్యాచ్‌కు చెందిన చండూరు డాన్‌బోస్కో కళాశాల స్నేహితులు కలిసి జమ చేసిన 31,500రూపాయలను సోమవారం హైద్రాబాద్‌లో జరిగిన ద్వాదశదినకర్మ సందర్భంగా ఆయన సోదరుడు సదానందంకు అందించారు. రాజు స్నేహితులు డా. సచ్చిదానందం, ఎస్ లింగారెడ్డి, గిరిధర్, పృధ్వీధర్, వెంకన్న తదితరులు మృతుడి కుటంబాన్ని పరామర్శించారు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు.

# డ్రైనేజీలను పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

### - ఇరవైరోజులుగా 9వార్డులో డ్రేనేజీ తీయని దుస్థితి

### -ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు

**జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలో గిర్నిగడ్డ ప్రాంతంలో ఉన్న 9వ వార్డులో మున్సిపాలిటీ సిబ్బంది గత ఇరవై రోజులుగా డ్రైనేజీలు శుభ్రం చేయడంలేదని, దీంతో డ్రైనేజీలు చెత్తాచెదారంతో పేరుకపోయినట్లు స్థానిక వార్డు ప్రజలు మహమ్మద్ అన్వర్‌పాషా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రజలు మలేరియా, డెంగ్యూతోపాటు పలు విషజ్వరాలతో ఇబ్బందులకు గురవుతున్నారని, దారిపొడవునా పిచ్చి చెట్లు, గడ్డి పెరిగిపోయి అందులోని పాములు, విషపురుగు వస్తున్నాయని తెలిపారు. ప్రజలు రోగాలకు గురవుతున్నా ఇరవై రోజులుగా డ్రైనేజీలను శుభ్రం చేయకుండా మున్సిపల్ సిబ్బంది పట్టీ పట్టనట్లు వ్యవహరించడంతో చెత్తాచెదారం పేరుకపోయి దోమలు, ఈగల స్వైరవిహారంతోపాటు దుర్గంధం వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి 9వ వార్డుతోపాటు జిల్లాకేంద్రంలోని ప్రతీ వార్డులో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి వార్డులను శుభ్రంగా ఉండేవిధంగా స్వచ్ఛభారత్ స్వచ్ఛవార్డుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో మహమ్మద్ అన్వర్‌పాషాతోపాటు ఎండి. యాకుబ్‌పాషా, ఎండి. లేబెల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రి పంపిణి

**మర్రిగూడ,14అక్టోబర్,ప్రభాతవార్త:**



బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఇందుర్తి మేటి చంద్రపురం గ్రామంలోని యువతకు, విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్ కిట్ తదితర క్రీడా వస్తువులను సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ క్రీడలు గ్రామాలమద్య, యువకులమద్య ఐక్యతను చాటుతాయని, క్రీడలు యూత్‌కు, విద్యార్థులకు ఎంతో మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అశోక్ గౌడ్, గణేష్, రఘు, హుస్సేన్, యాసిన్, శివ, యువత పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం పొందిన రామలింగంను సన్మానించిన గ్రామస్తులు



**చండూరు రూరల్,14అక్టోబర్,ప్రభాతవార్త:**
చండూరు మండలంలోని గొల్లగూడెం గ్రామంలో మొదటిసారి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన బోయిన రామలింగంను, అతని తల్లి దండ్రులను సోమవారం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో రామలింగంను ఆదర్శంగా తీసుకొని యువకులు మంచిగా చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు ,గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి ఉప సర్పంచ్ బోయిని రాఘవ యాదవ్, ఇటిక శ్రవణ్, మాదగోని వెంకన్న, మధు, శివ, నవీన్, ప్రదీప్, శ్రీధర్, దనుష్, మధు, శ్రీకాంత్, అంజి, లక్ష్మణరాజు, నరేందర్, కిరణ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

### వైభవంగా శోభాయాత్ర

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త** పట్టణ కేంద్రంలోని వాసవీ భవన్‌లో గత పది రోజులుగా వైభవోపేతంగా మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అమ్మవారి శోభా యాత్రతో ముగిసినవి.ఆదివారం ఉదయం అమ్మవారి సన్నిధిలో నవరాత్రులు పూజలందుకున్న అమ్మవారి శోభాయాత్రను యూట్యూబర్ నటన షాట్ ఫిలిం నిర్మాత శివకోటి శేఖర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో ఎల్లవేళలా ముందుండే ఆర్యవైశ్యులు, ఐక్యతతో ఊరంతా ఒకే చోట వినాయక,దేవి నవరాత్రులను జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు.ఆర్యవైశ్య మహిళలు, పురుషులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొని ఆటపాటలు, కోలాటాలతో అమ్మవారికి ఘనంగా



వీడ్కోలు పలికారు.అనంతరం మండలంలోని అక్కెనపల్లివారి లింగోటం చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్ రావు,ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేలంపాటలో ఉత్సాహంగా పట్టణ ప్రజలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త*

సకల శుభాలకు నెలవైన కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ఏ విధంగా మనవరకు వచ్చినా అది మన సౌభాగ్యమే అనుకుంటాము కాబట్టి ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను దక్కించుకోవాలని చూస్తాము.అటువంటిది నవరాత్రులు కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలో వివిధ ప్రదేశాలలో నెలకొల్పిన మండలపాలలో అమ్మవారి సన్నిధిలో పూజింపబడిన వివిధ వస్తువులను వేలంపాటలు నిర్వహించారు కమిటీ సభ్యులు.మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఏర్పాటు శ్రీ వేణుగోపాల స్వామి భక్త మండలి నవశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ఆదివారం అమ్మవారి శోభాయాత్ర సందర్భంగా అమ్మవారి చీరలు, ముక్కుపుడక, కలశం, కనకమాల, లడ్డూ వేలంపాటలు నిర్వహించగా పట్టణ కేంద్రానికి చెందిన పుల్లెంల శ్రీనివాస్ కనకమాల, కొప్పు



అంజన్ గౌడ్ ముక్కుపుడక, పుల్లెంల భిక్షం లడ్డు, బందారు చందు కలశంలను దక్కించుకున్నారు.వేలంపాట పాడిన వారికి కమిటీ సభ్యులు ఘనంగ ఆసన్మానించారు.అనంతరం అమ్మవారి శోభా యాత్ర ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో నవశక్తి యూత్ సభ్యులు కొప్పు శ్రవణ్ , పుల్లెంల మహేశ్, కొప్పు ప్రవీణ్, పుల్లెంల వెంకట్, మునుకుంట్ల గణేష్ , పాలకూరి రమేష్, రాము, సాయి, శివ, బత్తిని రవి, సత్తి, బంగారు ఉప్పి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మలకోవెలలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త*



దసరా పర్వదినం సందర్భంగా నార్కట్‌పల్లి శివారులో గల ముగ్గురు అమ్మలు కొలువుదీరిని అమ్మలకోవెల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. రేణుకా ఎల్లమ్మ, కనకదుర్గ, వాసవీ మాతలు కొలువుదీరిన అమ్మలకోవెలలో భక్తులు నమ్మకంతో వచ్చి పూజిస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మిక.పండుగ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకములు, పట్టు వస్త్రాలతో అలంకారాల అనంతరం ప్రత్యేక పూజ అర్చనలను నిర్వహించారు.కార్యక్రమాలలో దేవరశెట్టి నారాయణ రుక్మిణి, రాజేందర్ శ్రీదేవి, ఉమ,జగదీశ్వర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి లడ్డూను కైవసం చేసుకున్న భక్తులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని పదమూడవ వార్డులో నెలకొల్పిన కనదుర్గ అమ్మమారి దేవిశరన్నవరాత్రి ఉత్సవాల మండపంలో నవరాత్రులు పూజలందుకున్న అమ్మవారి విగ్రహంవద్ద ఉన్న లడ్డూ, ధరింపచేసిన చీరలు , కలశాలను వేలంపాటలో కైవసం చేసుకుని అమ్మమారి ఆశీర్వాదంగా ఎంతో భక్తితో మేళతాలాలతో తమ గృహాలకు తీసుకుని వెళ్ళారు.పట్టణ కేంద్రానికి చెందిన శ్రీనివాస్, వెంకటాచారిలు అమ్మవారి లడ్డూను, కలశాన్ని పొందారు.కమిటీ సభ్యులు బ్యాండు బాజాలతో వారికి లడ్డూను ఇంటిదాకా పంపించారు.అమ్మవారి లడ్డూ, కలశాలను దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సత్కరించిన బేగంపేట దుర్గా భవాని యూత్ అసోసియేషన్

*రాజాపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త :*



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్ఐ ఉపేందర్ యాదవ్‌కు, ఏఎస్ఐ ప్రకాష్ నాయుడు, ఉపేందర్‌లకు జెల్ల పరమేష్ యువసేన తరుపున జెల్లా పరమేష్, దుర్గా భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్, సకినాల రాజు, జెల్ల ప్రణీత్, ప్రదీప్, నరేష్, ప్రహ్లద్, తోట శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర

*రాజాపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త :*



రాజాపేట మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ రాక్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో కొలువుదీరిన నవరాత్రి ఉత్సవాల దేవి శ్రీ నవరాత్రి ఉత్సవాల దుర్గామాత శోభా యాత్ర, నిమజ్జన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా అమ్మవారికి సమర్పించిన మొక్కు చీరలు వేలంపాట వేశారు. ఈ కార్యక్రమ సందర్భంగా నిర్వహించిన లక్కీ స్కీం డ్రా తీశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. శోభాయాత్ర సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తి పాటలు పాడుతూ నిర్వాహకులు, కంకణదారులు, భక్తులు, ప్రజలు నృత్యాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్, ఇతర పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారి పాదాల చెంత ఉన్న కలశ జలాన్ని భక్తులపై పూజారులు చల్లారు. కలశజలం విశిష్టతను భక్తులకు వివరించారు. వచ్చే ఏడాది విగ్రహదాతలను ప్రకటించారు.




# ఎమ్మెల్యేలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా (విజయదశమి) పండుగను పురస్కరించుకొని తెలంగాణ పీఏసీఎస్ ఛైర్మన్స్ ఫోరం అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ వైస్ ఛైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలను వారి నివాసాలలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి, జమ్మి ఆకులు ఇచ్చుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంభం భాషయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభాకర్ మృతదేహానికి ఎమ్మెల్యే వేముల నివాళి

*చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త :*



చిట్యాల మున్సిపాలిటీకి చెందిన చిత్రగంటి ప్రభాకర్ గుండెపోటుతో మృతి చెందగా సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిస్తూ నగదును ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి వెంకటిరెడ్డి, జడల చిన్న మల్లయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపూరి కృష్ణ, మాదగోని ఆంజనేయులు, బట్టు అయిలేష్, ఇబ్రహీం తదితరులు ఉన్నారు

# ఘనంగా కనకదుర్గా అమ్మవారి శోభా యాత్ర

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త** పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో ఎంతో వైభవంగా నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం అమ్మవారి శోభా యాత్రను ఘనంగా నిర్వహించారు. మహిళలు, భవానీ మాలాధరులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలు, ఆటపాటలతో అమ్మవారికి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# నేటి నుండి డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

*నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టిపిడిఎంఏ పిలుపులో భాగంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, పిజి కళాశాలలనిరవధిక బంద్‌లో భాగంగా సోమవారం నేరేడుచర్లలోని న్యూ అరవింద డి గ్రీ కళాశాలను బంద్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌కుమా ర్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్ స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో దాదాపుగా ప్రత్యక్షంగా పరోక్షంగా 50 వేల ఉద్యోగుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడే పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేట్ కళాశాలలు, విద్యార్థులు, యాజమాన్యాలుకీలక భూమిక పోషించాయని, ఉద్యమం చేసి సాధించుకున్న రాష్ట్రంలో కళాశాలలు మూతపడే పరిస్థితి రావడం చాలా దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించేంత



వరకు డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్ విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, ఆంజనేయులు, సతీష్, శ్రీధర్, శ్రీనివాసాచారి, నాగప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ రుగ్మతలకు బుద్ధుని బోధనలే శరణ్యం

## బుద్ధవనంలో ధమ్మ విజయం వేడుకలలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

*నాగార్జునసాగర్ 14 ప్రభాతవార్త*



సమాజ రుగ్మతలకు బుద్ధుని బోధనలు ఒకటే శరణ్యమని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. బుద్ధవనంలో ధమ్మ విజయం వేడుకలలో భాగంగా ముందుగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం నాగార్జునసాగర్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్ధవనంలో సామ్రాట్ అశోక చక్రవర్తి బౌద్ధ ధమ్మాని స్వీకరించిన రోజు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బౌద్ధ ధమ్మ దీక్ష తీసుకున్న రోజు అయిన అక్టోబర్ 14 సోమవారం నాడు నిర్వహించిన ధమ్మ విజయం వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వార్ధం మితిమీరి అత్యాశ తారాస్థాయికి చేరి అతలాకుతలమైన ప్రస్తుత సమాజంలో బుద్ధుని పంచశీల పాటిస్తే యుద్ధాలకు తావే లేదన్నారు. అనంతరం శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి మాట్లాడుతూ ఇక్ష్వాకుల కాలంలో నాగార్జున కొండలో విలసిల్లిన బౌద్ధాన్ని ప్రస్తావిస్తూ బుద్ధవనం రాబోయే రోజులలో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా మారనుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని హంగులతో సిద్ధమైన బుద్ధవనం రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఆసియాలోనే అరుదైన బౌద్ధ వారసత్వ థీమ్ పార్కుగా గుర్తింపు పొందనున్నట్లు తెలిపారు. మోక్షానందా బుద్ధ విహార అధ్యక్షులు ధర్మ రక్షిత బౌద్ధ దమ్మ విజయాల గురించి వివరించగా లతా రాజా ఫౌండేషన్ సలహాదారులు పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దమ్మ దీక్ష తీసుకున్న నేపథ్యం గురించి వివరించారు. అటు పిమ్మట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బుద్ధవనం ప్రత్యేక పర్యాటక స్థావరం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజర్ డైరెక్టర్ మరియు బుద్ధవనం ప్రత్యేక అధికారి ఎన్.ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ధమ్మ విజయం ధమ్మ దీక్షోత్సవాలు పర్యాటక ప్రాధాన్యత కలిగి ఈ బౌద్ధం పట్ల అవగాహన కల్పించడానికి తోడ్ప డతాయ ్నన్నారు. బుద్ధవనంలోని ధమ్మ విజయం వేడుకలలో ఒగ్గు నృత్య కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బుద్ధవనం అధికారులు సుదన్‌రెడ్డి, ఈమని శివనాగిరెడ్డి, సూర్యప్రకాష్‌రావు, శ్యామ్‌సుందర్‌రావు, మహేంద్ర హిల్స్‌లోని మహాబోధి బుద్ద విహార, మైసూర్ బైలా కుప్పెలోని మహా బోధి విహార నుండి బద్ధ భిక్షువులు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఇంగ్లీష్ మరియు ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కంది) 60 మంది దక్షిణ దేశాల విద్యార్థులు, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారం రావడంపట్ల హర్షం

*నూతనకల్,14అక్టోబర్,ప్రభాతవార్త:*

అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ పురస్కారాన్ని సుద్దాల ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ప్రజల పాటై ,ప్రజల గొంతుకై గత 50ఏళ్లుగా పాటలే ప్రస్థానంగా సాగినటువంటివాడని ,అరుణోదయ నాగన్నకు సుద్దాల ఫౌండేషన్ తరుపున జాతీయ పురస్కారాన్ని ఈ నెల 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలు,కళాకారులు ,కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఎన్ని కష్టాలు వచ్చినా పాటను విడువని పాటగాడు,అరుణోదయ నాగన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయనయ, తెలంగాణ సాంస్కృతిక సారధి ,సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా భిక్షపతి,



పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, గడ్డం శ్రీను,గంట కార్తీక్, పులుసు రవి, గడ్డం యాదగిరి,తోట ర మేష్,వినయ్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై విస్తృత ప్రచారం

*త్రిపురారం,14అక్టోబర్,ప్రభాతవార్త:*

ప్రస్తుతం వానాకాలం సీజన్‌లో సాగు చేసిన సన్నధాన్యం కొనుగోలు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల సన్నాహక ఏర్పాట్లలో భాగంగా సోమవారం మండలంలోని మాటూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గుర్తించిన గ్రామాలలో ఐకెపి,సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు వినియోగించుకుని ప్రభుత్వ మద్దతుతో పాటు బోనస్‌ను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎస్.అశోక్ కుమార్, సిసిలు హేమా నాయక్,దేవ్‌సింగ్ , కొనుగోలు కమిటీ సభ్యులు ,తదితరులు ఉన్నారు.



# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు అక్టోబర్ 14 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాస పూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సే వలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. అన్న ప్రసాద వితరణ దాతలు బొగ్గవరపు రవీందర్ అనంతలక్ష్మి దంపతులను ఆలయ మర్యాదల తో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, వేద పండితులు, ధర్మకర్తలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

*రాజాపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త :*



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో , మర్కుకు శ్రీశ్రీశ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో, శ్రీ విశ్వనాథ గురువులు ఆశీస్సులతో, అదరాజు శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో, పాండురంగ ఆశ్రమం కేంద్రంగా నిర్వహిస్తున్న శతకోటి హరేరామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలలో భాగంగా రఘునాథపురం జగత్కేవా సమాజం వారి శాఖ ఆధ్వర్యంలో అశ్వజమాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భగవాన్ భక్తులందరూ కోరికలు తీర్చే శ్రీదేవి, భూదేవి సమేత, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు, శివాలయం నుండి ప్రధాన వీధుల గుండా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు అత్యంత వైభవముగా రామనామ మంత్రాన్ని ఘనంగా జపిస్తూ నగర సంకీర్తన జరిగింది. భగవాన్ భక్తులందరూ అధిక సంఖ్యలో నగర సంకీర్తనలో పాల్గొని అద్భుతంగా అంగరంగ వైభవముగా మహా రామ నామ మంత్రాన్ని జపిస్తూ నగర సంకీర్తన నిర్వహించి భగవాన్ నామ ప్రచారం జరిగింది. లక్ష్మినారాయణ దంపతులు, బాబాబురావు, భాస్కర్, సంతోష్, సిద్ధిలింగం, పాండురంగ, గణేష్, హరినాథ్, ఉపేందర్, రమేష్, గణేష్, చంద్రశేఖర్, చిన్న పోశయ్య, శ్రీనివాస్, బాల నర్సయ్య, శ్రీనివాస్, సామల రమేష్, నాగభూషణం, పాండరి,శ్రీను, చంద్రమౌళి, వెంకటేశం, నరసింహులు, శ్రీధర్, శ్రీనివాస్, బాలాజీ, వివేక్, ఆత్మలింగం, సిద్ధులు, ఉప్పల రమేష్,బి. శ్రీనివాస్, లక్ష్మినారాయణ, గౌతమ్ కృష్ణ, లోక శ్రీనివాస్, వెంకటేశం, ఆడెపు శివ, సురేష్, రామచంద్రం, బి. రమేష్, వెంగల్ దాస్, నగేష్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి వెంకటేష్ రాజీనామా

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

వలిగొండ భూదాన్ పోచంపల్లి మండల గాను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని పదవికి వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లుగా తడక వెంకటేష్ తెలియజేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అందేం సంజీవరెడ్డికి తాను రాజీనామా చేస్తున్నట్లుగా పార్టీలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరుకోవడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్,అక్టోబర్ 14,ప్రభాతవార్త** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని రాంనగర్‌లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం పిఏసిఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని,సన్న ధాన్యానికి రూ.ఐదు వందల బోనస్‌ను అందజేస్తుందన్నారు. రైతులంతా తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. మండలంలోని సంబంధిత అధికారులు పిఏసిఎస్,ఐకెపిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించి కొనుగోళ్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల్లో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన సహించేదిలేదని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, మాద లింగస్వామి, గద్దపాటి దానయ్య,మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం,చెరుకు సైదులు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, బొడ్డుపల్లి సైదులు, ఎఆర్ నాగేశ్వరరావు, మానిటరింగ్ అధికారి సుమానంద్,పిఏసిఎస్ అధికారులు జమాల్, బండా మల్లారెడ్డి, సెంటర్ ఇన్‌చార్జి చెరుకు చంద్రయ్య,సిబ్బంది సైదమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి శోభయాత్ర

కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ అష్టలక్ష్మి శ్రీచక్ర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయం లో జరిగిన దేవిశరన్నవరాత్రుల పూజా మహోత్సవం అనంతరం సోమ వారం వాసవి మాత విగ్రహాన్ని పల్లకిలో అత్యంత వైభవంగా శోభయాత్ర నిర్వహించారు. ఈ శోభయాత్రకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర వ్వహించారు. అమ్మవారి పల్లకి ముందు కొబ ్బరికాయ కొటి ్ట శోభయాత్రను ప్రారంభించారు. ఎమ్మెలే ్య కూడా శోభయాత్రలో పాల్గొని కాసేపు సరదాగా కోలాటం వేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను, ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, పీఏసీఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్ రెడ్డి, పార్లమెంటు కో ఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం



శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకన్న, సముద్రాల చంద్రశేఖర్, శ్రీనివాస్, నీలా లక్ష్మయ్య, గుమ్మడవెల్లి జనార్ధన్, విజయ్, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్. వీరమల్ల యాదయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టు చాంపియన్ కందుల తేజస్వినినీ అభినందించిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త



డబ్ల్యూపిసి(వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నల్లకుంటలో జరిగిన అంతర్ రాష్ట్ర తెలంగాణ జిల్లాల వెయిట్ లిఫ్టింగ్‌లో మొదటి చాంపియన్ షిప్‌ను నల్గొండకు చెందిన కందుల తేజస్వినిగౌడ్‌ను కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీమ్ 3 కేటగిరి అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ 120 కేజిల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి రికార్డు సృష్టించిన తేజస్విని ఇంకా జాతీయస్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మోతిలాల్, కోచ్ రఘు, వెంకటరమణగౌడ్, అభి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ మృతికి మాజీ జడ్పీటిసి నర్సింహ సంతాపం

కట్టంగూర్,అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని గార్లబాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో తేలు రాజశేఖర్ గుండెపోటుతో మృతిచెందడంతో టిపిసిసి డెలిగేట్,కట్టంగూర్ మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి సాగర్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ చెవుగోని సాయిలు,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి మాద లింగస్వామి,మాజీ ఎంపిటిసి గట్టిగొర్ల సత్తయ్య,నమ్ముల సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కామల శేఖర్, రేఖల శ్రీనివాస్, బొజ్జ శ్రీను,తేలు సైదులు,తేలు యాదయ్య, శిరీషాల సాయికుమార్ పాల్గొన్నారు.

# వాడవాడలా బిజెపిని బలోపేతం చేయాలి

## సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి వీరేందర్‌గౌడ్



**కట్టంగూర్,అక్టోబర్ 14,ప్రభాతవార్త** భారతీయ జనతాపార్టీని వాడవాడలా విస్తరింపజేయాలని బిజెపి కట్టంగూర్ మండల సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి వీరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మండలంలోని అయిటిపాములలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి బూత్‌లో బిజెపి కార్యకర్త కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు ఇంటింటికి చేరవేయాలని, బిజెపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో బిజెపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నకిరెకంటి మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి నీలం నాగరాజు, బూత్ అధ్యక్షులు కంబాలపల్లి సైదులు, అంతటి రాజుగౌడ్, పబ్బు వినయ్,యర్కల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

డిండి,అక్టోబర్ 14,ప్రభాతవార్త

ప్రభుత్వ ఐ.టి.ఐ డిండిలోని వివిధ కొత్త అడ్వాన్స్డ్ కోర్సులలో సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ వి.రాధాకృష్ణ తెలిపారు. మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్డ్ సిఎన్సి మెసీనింగ్ టెక్నిసియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కొత్త అడ్వాన్స్డ్ ట్రేడ్ల యందు ఆరవ వాక్ ఇన్ అడ్మిషన్ సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వి. రాధా కృష్ణ కోరారు. అభ్యర్థులు కొత్తగా ధరఖాస్తు చేసుకున్నవారు వివిధ ఫేజులలో దరఖాస్తు చేసి సీటు రాని వారు రిజిస్ట్రేషన్ ఫారంతోపాటు అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల ఆఖరి తేదీ వరకు ఆరవ వాక్ ఇన్ అడ్మిషన్‌ఖి కౌన్సెల్లింగ్ కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. అడ్మిషన్ ప్రక్రియ మొత్తము రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశాను సారము మెరిట్ ప్రకారము నిర్వహించబడుతుందన్నారు.

# తేలు రాజశేఖర్ మృతికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి సంతాపం



**కట్టంగూర్,అక్టోబర్ 14,ప్రభాతవార్త** మండలంలోని గార్లబాయిగూడెంనకు చెందిన తేలు లింగయ్య కుమారుడు తేలు రాజశేఖర్ గుండెపోటుకు గురై మృతి చెందడంతో సోమవారం నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించారు. ఈసందర్భంగా మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెంట మాజీ జడ్పీటిసి తరాల బలరామ్,వంగూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సీఓ శ్రీనివాస్ సస్పెండ్

'మిర్యాలగూడ, అగస్టు 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన కమ్యూనిటీ అర్గనైజర్(సీఓ)గా పనిచేస్తున్న ఎం.శ్రీనివాస్‌ను గురువారంనల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. లైంగిక అరోపణలు, లంచం తీసుకోవడం,విధుల పట్ల నిర్లక్ష్యం వంటి అరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూఉత్తర్వులు జారీ చేశారు. అరోపణలపై మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్‌ని విచారణ అధికారిగా నియమించగా పిడి నివేదిక అధారకంగాశ్రీనివాస్‌ని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

# తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కారించాలి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సైదానాయక్

*మిర్యాలగూడ, అక్టోబర్ 14 ప్రభాతవార్త*




విద్యాశాఖాధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి వెంటనే స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల సమ్మెను విరమింపచేయాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్ అన్నారు. సోమవారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్యభూమిక పోషించిన పేద మధ్యతరగతివద్యార్థులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఫీజురీయంబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతుందన్నారు. ఇప్పటికైనా పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం విద్యార్థులను ఏ మాత్రంపట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలన్నారు. ఈ సమావేశంలో న్యూమాన్, ప్రసన్న, వీరన్న, సంపత్, మణినాయక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పలువురు పరామర్శ

*మిర్యాలగూడ, అక్టోబర్ 14 ప్రభాతవార్త*



మర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేటకు చెందిన పద్మశెట్టి కోటేశ్వర్‌రావు తల్లి పద్మశెట్టి నారాయణమ్మ దశదినకర్మలు సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలం సత్రశాల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్‌రావుతో కలిసి అమె చిత్రపటానికి పూలమాల వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామన్నారు. వారి వెంటడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు నల్లమోతు సిద్ధార్థ,మాజీ ఎంపిపి బాలాజీనాయక్, మాజీ జడ్‌పిటిసి అంగోతు లలితా హతీరాంనాయక్, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు రంగశాయిరెడ్డి, అన్నభీమోజు నాగార్జనాచారి, పూనాటి లక్ష్మీనారాయణ, చిట్టిబాబునాయక్, కూరాకుల చిన్నరామయ్య, వింజం శ్రీధర్, మాజీ ఎఎంసి డైరెక్టర్ పోల నాగార్జున, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లున్నారు. అదే మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయ ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, చెరుకూరి కోటేశ్వర్‌రావులు నారాయణమ్మ చిత్రపట్ట వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు.

# డీసీసీబీ మాజీ చైర్మన్ సన్మానం

*ఆలేరు ప్రభాతవార్త:*



ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం ఆలేరు మాజీ ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ, యాదగిరిగుట్ట మహేందర్ రెడ్డి నివాసంలో దసరా శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు.

# పద్మశాలి చేయూత ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ


*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో భరత్ నగర్‌కు చెందిన మండల పుండరీకం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబమును పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. కుటుంబాన్ని ప్రారంభించిన వారిలో పద్మశాలి చేయూత సభ్యులు చిక్క శ్రావణ్ కుమార్, డాక్టర్ చింతకింది మురహరి, డాక్టర్ సిహెచ్.వెంకటయ్య, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు, భోగ సంతోష్, సందే ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# గిరిబోయిన మల్కయ్యను పలువురి పరామర్శ

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ మండల కేంద్రంలో దసరా పండుగ రోజు ప్రమాదవశాత్తు గిరబోయిన మల్కయ్యకు చెందినటువంటి శ్రీ బాలాజీ ఎలక్ట్రికల్, హార్డ వేర్ షాపు పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు భువనగిరి ఎల్లయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చెక్క వెంకటేశం, జోర్క ఎల్లేష్, మండల ఫిషరీస్ చైర్మన్ భువనగిరి నర్సింగరావు, వైస్ చైర్మన్ కార్తీక్ ముదిరాజ్, మారబోయిన భాస్కర్, శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో అంబోజుకు సిల్వర్ మెడల్

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*



మలేషియాలోని కౌలానాపూర్ ఎంఎస్ఎన్ స్టేడియంలో జరిగిన 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో ఇండియా టీం తరపున పాల్గొన్న భువనగిరికి స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆంబోజు అనిల్ కుమార్ 4 రేట్లు 400 మీటర్ల రిలే పరుగులులో వెండి పతకం సాధించారు. ఈ సంద్భంగా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసిఏషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ శర్మ, సెక్రెటరీ రాంగోపాల్ శర్మలు ఆంబోజు అనిల్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలువురు సహచర మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.




# నేటినుండి పశువులకు టీకా కరణ కార్యక్రమం

*త్రిపురారం,14అక్టోబర్,ప్రభాతవార్త:*

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుసంపదను కాపాడడానికి ,పశువులకు వచ్చే వివిద రకాల వ్యాధులకు ఈ నెల 15 నుండి వచ్చే నెల 14 వరకు గాలికుంటు వ్యాధినిరోధక టీకాలను వేయన్నుట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ చందూరి నాంగేంద్ర తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పశువైద్యకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో 3 పశువైద్య బృందాలు నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లోని పశువులకు టీకా కరణ కార్యక్రమం చేయనుననట్లు తెలిపారు. టీకా కరణ కార్యక్రమంలో ఆయా పశువైద్యశాలల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నందున ఆయా గ్రామాల్లోని పశువైద్యశాలలో మధ్యాహ్నం తరువాత పని చేస్తాయని అన్నారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించుకోవాలని కోరారు. నీలాయగూడెం పశువైద్యశాల పరిధిలో : గాలికుంటువ్యాధి నివారణ టీకా కరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15నుండి వచ్చే నెల 14వరకు 2 పశువైద్య బృందాలు ఆయా గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారి డా.సంకలమద్ది శశికళ తెలిపారు.

# నేడు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

## -మండల పశువైద్యాధికారిణి డాక్టర్ దుర్గారమాదేవి

*మిర్యాలగూడ, అక్టోబర్ 14 ప్రభాతవార్త*

ఈనెల 15 నుండి వచ్చే నెల 14 వరకు మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో ఉచిత గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి తెలిపారు. సోమవారం స్థానికంగా అమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అ వ కా శా న్ని రైతులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో సిబ్బందిని మూడు బృందాలుగా ఏర్పాటు చేసి వివిధ గ్రామాల్లో టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

## -సూదగాని హరిశంకర్ గౌడ్

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ మండల పరిధిలోని కాటపల్లి గ్రామంలో శనివారం బాలయ్య ఇటీవల మృతి చెందగా ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని స్థానిక నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి రాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కానుగంటి కొమరయ్య, కార్మిక శాఖ అధ్యక్షులు కానుగంటి సోమలు, 6 యువజన విభాగం అధ్యక్షులు వడ్లకొండ సాయికిరణ్ గౌడ్, వల్లల రామచంద్రూ, గంధమల్ల ఎల్లయ్య, గంధమల్ల చంద్రయ్య, యువజన విభాగం నాయకులు గంధమల్ల నాగరాజు, గంధమల్ల మల్లేష్, మల్లెల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి పాడి గేదె మృతి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

పిడుగు పడి పాడి గేదె మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం బాబులు నాయక్ తండ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. తండాకు చెందిన మోతిలాల్ తండాలో పశువులను మేపుతుండగా పిడుగు పడి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. సుమారు రూ.1,20,000 విలువ గల పాడి గేదె మృతి చెందిందని నిరుపేద కుటుంబానికి చెందిన మోతిలాల్‌ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు కోరారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

**అలుగుబెల్లి నర్సిరెడ్డి**

*ప్రభాతవార్త, సూర్యాపేట :*
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్‌యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం సోమవారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ టిఎస్ యూటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గత ఎమ్మెల్సీగా పనిచేసిన పీరియడ్లో సామాజిక స్పృహగల సంఘంగా యుటిఎఫ్‌తో కలిసి నల్గొండ జిల్లాలో యూరేనియం తవ్వకాల గూర్చి శాసనమండలిలో ప్రస్తావించానని, పాఠశాలల్లో పరిశుభ్రత నిర్వహణకు పారిశుద్ధ్య కార్మికుల కోసం పదేపదే ప్రస్తావించడం వలన వారి నియామకం జరిగిందని, శాసన మండలిలో క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తున్నామని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక తరగతులు ప్రవేశపెట్టే విధానాన్ని కౌన్సిల్లో వ్యతిరేకించానని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమం బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో విలీనమైన ఐదు గ్రామపంచాయితీలను తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలని, ఈ కుబేరులో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సిలో 30% పెరుగుదలలో తమ కృషి ఉందని చెప్పారు. కెజిబివీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే అమలుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే. యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు ఆర్. దామోదర్, ఎన్. నాగేశ్వరరావు, వీ. రమేష్, సిహెచ్. రమేష్, డి. లాలు, కే.పాండురంగాచారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్. సాంబయ్య, సభ్యులు టిపి. జనార్ధన్‌రావు, ఆర్.శ్రీను, చందా శ్రీనివాసరావు, ఆర్. శ్రీనయ్య, శోభ, పి. అభినవ్, బి.ఆనంద్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటి సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*నూతనకల్,14అక్టోబర్,ప్రభాతవార్త:*
ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తోట శ్రవణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావుకు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ రాష్ట్రవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేసి మాట్లాడారు.ప్రతి ఒక్క ఎలక్ట్రీషియన్ లేబర్ కార్డు తీసుకొని ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ద్వారా అందే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వారి సమస్యలను తీసుకెళతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్‌జానీ పాషా,గౌరవ సలహాదారులు రాగి బ్రహ్మాచారి,మండల అధ్యక్షులు మైదం జానయ్య, ఉపాధ్యక్షుడు సంద వెంకన్న, సహాయ కార్యదర్శి బూడిద సైదులు,సీత దిలీప్,రాగి మధు, రాగి శంకర్,ఎండి నాసిక్,సత్తిరెడ్డి,తదితులు పాల్గొన్నారు



# జిల్లాలో 4 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

**రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం**
**జిల్లా అదనపు కలెక్టర్**
**బిఎస్ లత**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025లో భాగంగా జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో 01 పోలింగ్ కేంద్రం, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 3 నూతన పోలింగ్ కేంద్రాలు మొత్తం 4 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనల మేరకు ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. 89-హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా నూతనంగా మేళ్లచెర్వు మండలం దుబ్బతండాలో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు, చింతలపాలెం మండలం వజీనేపల్లిలో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు, గరిడేపల్లి మండలంలో చిన్న గారకుంట తండాలో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని అలాగే రెండు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు చేయుట కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. 90-కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఉన్న 296 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి నూతన, మార్పులు చేర్పులు జరగలేదని అన్నారు. 91- సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఉన్న 271 పోలింగ్ కేంద్రాలలో నాలుగు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు కొరకు అలాగే 2 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పులు కొరకు ప్రపోజల్ పంపడం జరిగిందన్నారు. 96- తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉండగా మద్దిరాల మండలం గుట్టకాని తండాలో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు కొరకు, ఒక పోలింగ్ కేంద్రం లొకేషన్ మార్పు చేయటం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. 1 జనవరి 2025 నాటికి 18 ఏండ్ల వయస్సు నిండిన వారు నూతన ఓటుకి దరఖాస్తు చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలని అధికారులకు, రాజకీయ పార్టీ ప్రతినిధులకి అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు శ్రీనివాస్‌లు, వేణు మాధవ్, ఎలక్షన్ సూరిటిడెంట్ శ్రీనివాసరాజు, సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కోదాడ తహసీల్దార్ వాజిద్, హుజూర్‌నగర్ తహసీల్దార్ నాగేందర్, తుంగతుర్తి తహసీల్దార్ దయానందం, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బిఆర్ఎస్ ప్రతినిధి సత్యనారాయణ, బిజెపి నుండి హబీద్, బిఎస్‌పి నుండి స్టాలిన్, వైఎస్ఆర్ సిపి నుండి రమేష్, ఎలక్షన్ డిటి వేణు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ ఫోటోగ్రాఫర్ లింగయ్య మృతి బాధాకరం

*మోతె,14అక్టోబర్,ప్రభాతవార్త:*
మండలంలోని ఉర్లుగొండ గ్రామానికి చెందిన మండల సీని యర్ ఫోటోగ్రాఫర్ కాంపాటి లింగయ్య మృతి బాధాకరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు.సోమవారం లింగయ్య పార్థీవ పూలమాల వేసినివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారివెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు అర్వపల్లి గణేష్ గౌడ్,నరసింహాపురం గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి అశోక్‌రెడ్డి,కలగాని నర్సయ్య, కలగాని గణేష్,గుల్ల కృష్ణ,మామిడి సత్యం,తదితరులు ఉన్నారు.






## బీర్ల ఐలయ్య అలాయ్ బలాయ్ కార్యక్రమంల రాజాపేట నాయకులు

*రాజాపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త :*



దసరా శుభాకాంక్షలు తెలుపుతూ అలాయ్ బలాయ్ కార్యక్రమంలో రాజాపేట మండల ముఖ్య నాయకులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిశారు. రాజాపేట తాజా మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, రైతు మండల కో ఆర్డినేటర్ గౌటే లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ నాగిర్తి రాజిరెడ్డి, సురేష్, రాంగోల శ్రీనివాస్, రాజాపేట మండల నాయకులు, పెద్దలు ప్రభాకర్ పాల్గొన్నారు.

## రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరేరామ నామ జప యజ్ఞం

*రాజాపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త :*



మర్యుక్కు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన, శతకోటి హరేరామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. రామేశ్వర్‌దాస్ మహంత్, బల్ల దామోదరన, బదుమ సత్యనారాయణ, బిర్రు శ్రీను, నంగనూరు రాజు, నాల్ల శేఖర్, కునూరు భిక్షపతి, మెరుగు ఆనందం, భద్రయ్య, పబ్బోజు రాధమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి ప్రసాదాలను అందజేశారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*పెన్‌పహాడ్,14అక్టోబర్,ప్రభాతవార్త:*
మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన సద్దల తిరుపతి ఇటీవల అనారోగ్యానికి గురై మరణించాడు. చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా ,తిరుపతి



వైద్యం కోసం కుటుంబ సభ్యులు అధిక మొత్తంలో ఖర్చు చేసినప్పటికీ మృతి చెందడంతో పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తిరుపతి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆయనతోపాటు పదవ తరగతి నాగులపాటి అన్నారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1995-96 బ్యాచ్ స్నేహితులు ముందుకువచ్చి తిరుపతి కుటుంబ సభ్యులకు రూ.36వేల నగదు,50 కేజీల బియ్యాన్ని అందించి స్నేహితునిపట్ల తమ ప్రేమను చాటుకున్నారు. పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న తమను ఆదుకోవడంపట్ల తిరుపతి కుటుంబ సభ్యులు ఆయన స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి స్నేహితులు చెరుకుపల్లి వెంకన్న, మేడం వెంకన్న, యగ్గడి నాగయ్య, ఏ.నగేష్,ఉపేందర్‌రెడ్డి,బి.కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కుంభంకు వినతిపత్రం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి అన్నారు. పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్మాణమై ఉన్న ఇండ్లను పంపిణీ చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం ఎమ్మార్వోకి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆఐఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి అయినవని, ఇండ్ల పంపిణీ కోసం ప్రజల ద్వారా దరఖాస్తులను స్వీకరించారని, కానీ స్వీకరించిన దరఖాస్తులు పక్కన వేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మాత్రం పంపిణీ చేయలేదని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిని విచారణ జరిపి ఇండ్లను దరఖాస్తులకు మాత్రమే పరిమితం చేశారని అన్నారు. ఇప్పటికే అనేకమంది పేద ప్రజలు ఇళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతూ నేలకు వేలు అద్దె ఇంటికి కట్టలేక ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వం నిర్మించిన ఇండ్లనే ఇప్పటివరకు పంపిణీ చెయ్యలేదు వెంటనే నిర్మాణం



పూర్తయిన ఇండ్లను అర్హులను గుర్తించి వెంటనే వారికి కేటాయించాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుంటే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, సభ్యులు లక్ష్మయ్య, దుబ్బాక జగన్, నాయకులు శివ నాగేశ్వర్, డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తు చేసుకున్న వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 18 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖ 6, జిల్లా పంచాయతీ అధికారి 4, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ 3, డీఈఈ హౌసింగ్, మున్సిపాలిటీ, అటవీ శాఖ, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ నుండి ఒక్కొక్కటి చొప్పున రావడం జరిగింది. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలు ముఖ్యమే

### -వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడారి వెంకటేశ్

భువనగిరి ప్రభాతవార్త:

ఏదైనా వస్తువు కొనాలంటే దాని యొక్క నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా వినియోగదారుడు గమనించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడారి వెంకటేష్ కోరారు. సోమవారం ప్రపంచ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం సందర్భంగా ఆయన వినియోగదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మన దేశంలో ఐఎస్ఐ మార్క్, బిఐఎస్ మార్క్, అగ్ మార్క్, ఎఫ్‌పిఒ మార్క్ లాంటి ప్రభుత్వ సంస్థల పర్యవేక్షణలో వస్తువుల తయారీ, నాణ్యతా ప్రమాణాలను సూచిస్తాయన్నారు. ప్రతి వస్తువు యొక్క బాక్స్‌లపై మార్కులను చూసి కొనుగోలు చేయాలన్నారు. ప్రతి వినియోగదారుడు ఖర్చు పెట్టిన డబ్బుకు తగిన నాణ్యమైన వస్తువులు పొందటం అనేది వినియోగదారుల హక్కు అని ఆయన అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నాణ్యతా ప్రమాణాల దినోత్సవంను 1946 అక్టోబర్ 14న ప్రారంభమై ప్రతి ఏటా జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కడ చూసినా మార్కెట్‌లో కల్తీ, నకిలీ వస్తువుల తయారీ, రవాణా, అమ్మకాలు పెరిగిపోయాయని, దీంతో అమాయక వినియోగదారులు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు(1986, 2018) ఉన్నప్పటికీ చాలా మందికి ఈ చట్టాలపై అవగాహన లేదని, ఒకవేళ ఉన్న మనకు ఎందుకులే అని మౌనంగా ఉండిపోతున్నారని ఆయన అన్నారు. కొంతమంది వినియోగదారులు యూట్యూబ్‌లో వచ్చే వీడియోలు ఆధారంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లాంటి ఆన్లైన్ సంస్థల ద్వారా ఆరోగ్యానికి సంబంధించిన మందులు, ఇతర సౌందర్య సాధనలను కొనుగోలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వీటిలో ఎంత వరకు నాణ్యతా



ప్రమాణాలు ఉన్నాయో చెప్పలేమని, అందుకే నిపుణుల సలహాలు లేకుండా మందులు కొనకూడదని ఆయన సూచించారు. అదేవిధంగా చర్మ సౌందర్య సాధానాల విషయంలో కూడా వినియోగదారులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం, వస్తువుల నాణ్యతా ప్రమాణాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, నకిలీ వస్తువులు అమ్మే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వినియోగదారుల హక్కులను పాలకులు చిత్తశుద్ధితో కాపాడాలని ఆయన కోరారు.

## సైబర్ నేరలపై అవగాహన

గుండాల ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గుండాల ఎస్సై జి.సైదులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మోసగాళ్ల చేతిలో మోసపోక ముందే అవగాహన కలిగి ఉండాలని, ఇటీవల జరుగుతున్న బ్యాంకు మోసాలతో చాలామంది నష్టపోతున్నారని, 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి బ్యాంక్ ఖాతాలో ఎలాంటి అవకతవకలు జరిగిన సమాచారం ఇచ్చి సేవలు పొందాలని అన్నారు. గంజాయి అమ్మిన, తాగిన నేరమేనని, దానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామంలో సంచరించినట్లయితే వెంటనే 100 నెంబర్‌కు సమాచార ఇవ్వాలని అన్నారు. ఇటీవల బైకులపై వచ్చి మహిళ మెడలో ఉన్న బంగారాన్ని దొంగలిస్తున్నారని, వాటిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎస్ఐతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ అనంతరం పల్లెల నుండి పట్నం బాట

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

దసరా పండుగానంతరం వాహనదారులు పల్లెల నుండి పట్నం బాట పట్టారు. ఈ క్రమంలో యాదాద్రి ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు కారు ప్రయాణదారులకు సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత తెలియపరుస్తూ, సీటు బెల్టు పెట్టుకోవాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా టు వీలర్ వాహన దారులకు హెల్మెట్ పెట్టుకోవాలని, వరంగల్ హైవేపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం కారణాన టూ వీలర్స్ వాహనదారులకు ప్రత్యేకంగా రోడ్డుకు ఎడమవైపు ప్రయాణం చేయాలని, వాహనాల వేగం తగ్గించి నడపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆదివారం ఒక్కరోజే రాయగిరి మీదుగా సుమారు 40వేల వాహనాలు హైదరాబాద్ బాట పట్టాయని, సోమవారం 60వేల నుండి 70 వేల వరకు వాహనాలు నగరబాట పట్టాయాని తెలిపారు. వరంగల్ హైవే మీద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా యాదాద్రి ట్రాఫిక్ పోలీస్ ఉదయం నుండి రాత్రి వరకు పెట్రోలింగ్ చేస్తూ ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్‌ని కంట్రోల్ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఆర్ఎస్ఐ గంటా రాజు, బిక్షపతి, అనిల్, శ్రీకాంత్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఒక్క గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### -భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ధాన్యాన్ని ప్రతి ఒక్క గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎవరు అధైర్య పడదు అని రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు మిల్లర్లు రైతులను ఎంతగానో నష్టపరిచారని, ఇప్పటినుంచి మిల్లర్ల నుంచి ఎలాంటి నష్టం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, ఎమ్మార్వో మందాడి మహేందర్ రెడ్డి, ఏడీఏ వెంకటేశ్వర్లు, ఏవో శైలజ, నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామమోహన్ రెడ్డి, డైరెక్టర్లు రామ సాని చంద్రశేఖర్ రెడ్డి, మద్ది చంద్రారెడ్డి, కుసుకుంట్ల అలివేలు మంగ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిపై అవగాహన సదస్సు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామ చౌరస్తాలో యువకులకు గంజాయిపై అవగాహన సదస్సును ఎస్ఐ తక్యుద్దీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో యువత తన అమూల్యమైన భవిష్యత్తులను గంజాయి తాగి కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని అన్నారు. ఏదైనా అవసరమైతే తనకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.



# బిసి సంఘాల పోరాటాల ఫలితమే కులగణన

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో బిసిల కులగణన నిర్ణయం బిసి సంఘాలు చేసిన ఉద్యమాల ఫలితమేనని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా అధ్య క్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మామిడి నర్స య్య, అంజయ్యలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో కులగణన కోసం జివో.నెం.18 విడుదల చేయడం బిసిల విజయంగా పేర్కొంటూ జనాభా ప్రాతిపదికన బిసిలకు చట్ట సభల్లో అవకాశాలతో పాటు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించిన తర్వాత బిసిలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులకు ఓటు వేసి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజార్టీ ఇచ్చారన్నారు. 1931 సంవత్సరం తర్వాత జరిగిన అన్ని గణనలు ఆర్ధిక సామాజిక గణనలే కానీ సమగ్రంగా శాస్త్రీయంగా



కులాల జనాభాను లెక్క కట్టలేదన్నారు. బిజెపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు బిసి కులగణన కోసం పోరాడి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్త బిసి గణన చేయడం మరిచిందని విమర్శించారు. బిజెపి విధానాలు, పత్రిక ప్రకటనలు మోసపూరితమని కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశవ్యాప్త బిసి గణన చేపట్టేలా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి మంత్రులు, జాతీయ నాయకులు కృషి చేయాలని కోరారు.

## డాక్టర్ సుదర్శన్ నాయుడు మృతి బాధాకరం

**- నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపి సంఘ అధ్యక్షుడు మన్సూర్ అలీ**

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో గత 20 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సుదర్శన్ నాయుడు మృతి బాధాకరమని హుజూర్‌నగర్ నియోజకవర్గ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ మన్సూర్ అలీ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు డాక్టర్ సుదర్శన్ నాయుడు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్సూర్ అలీ మాట్లాడుతూ ఎంతో మంది రోగులకునాణ్యమైన వైద్యం తక్కువ ఫీజులతో సేవలందించి వారి రోగాలను నయం చేసిన గొప్ప వైద్యులు సుదర్శన్ నాయుడు అన్నారు. ఆయన రోగులకు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ



సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్ఎంపి సంఘ గౌరవ అధ్యక్షులు షేక్ బాబు, సన్నాది వెంకటేశ్వర్లు, ఆత్కూరి శ్రీనివాస్, సిహెచ్.కోటేశ్వరరావు, పి.బ్రహ్మం, రమేష్, మల్రెడ్డి, అమీనా, వెంకటచారి, మీరా, వెంకటేశ్వర్లు, అంజి, రషీద్, మురళి ప్రసాద్, నాగుల్ మీరా, పలువురు ఆర్ఎంపి, పిఎంపిలు, ప్రైవేట్ వైద్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ వజ్రాల జయశ్రీకి మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి

**- ఇదే కేసులో ధరణి ఆపరేటర్ జగదీష్‌ను మూడు రోజులు విచారించనున్న పోలీసులు**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త*

ప్రభుత్వ భూములను చట్ట విరుద్దంగా, అక్రమంగా ఇతరుల పేరుమీద బదిలీ చేయడంతోపాటు, ప్రభుత్వ రైతు బంధు పథకం కింద రూ.14లక్షలు అక్రమంగా పొందిన కేసులో అరెస్ట్ కాబడి జైల్‌లో ఉన్న నాటి హుజూర్‌నగర్, ప్రస్తుత అనుముల తహసిల్దార్‌గా పని చేస్తున్న వజ్రాల జయశ్రీని మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ కోదాడ జడ్జి సోమవారం ఆదేశాలు ఇచ్చి అనుమతించారు. కోదాడ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షకీల్ అహ్మద్ అన్సారి తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ న్యాయమూర్తి సెలవులో ఉన్నందున వజ్రాల జయశ్రీని, ధరణి ఆపరేటర్ జగదీష్‌ను ఐదు రోజులు ఈ కేసులో విచారించేందుకు హుజూర్‌నగర్ పోలీస్ కస్టడీకి అనుమతించాలని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు పిటిషన్ వేయగా ఈ కేసులో న్యాయమూర్తి 3 రోజులు పోలీసు విచారణ చేసేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులో పోలీసులు కోదాడ కోర్టులో పోలీస్ కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారని తెలిపారు. అలాగే జయశ్రీ పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌ను కొట్టి వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారని ఈ సందర్భంగా తెలిపారు.

## నేటి నుండి పశువులకు గాలికుంటు టీకాలు

*నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 15 నుండి పశువులకు ఉచిత గాలి కుంటు టీకాలు వేయనున్నట్లు నేరేడుచర్ల మండల ఇంఛార్జ్ పశు వైద్యాధికారిబి.రవినాయక్ సోమవారం తెలిపారు. పశువైద్య సిబ్బంది 3 బృందాలుగా ఏర్పడి టీకాలు వేయనున్నట్లు, ఆవులు, గేదెలు, వాటి దూడలు, దుక్కిటెడ్లు తదితరాలకు నెలలోపు సుమారు 10 వేల పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పశువులకు గాలికుంట టీకాలు వేయించి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టీచర్ కొలువు సాధించిన మౌనికకు అభినందన

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన మీసాల మౌనిక ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించడం పట్ల సోమవారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన మౌనిక తండ్రి శ్రీను ట్రాక్టర్ డ్రైవర్‌గా, తల్లి విజయ రోజు వారీ కూలీ పనులు చేసుకుంటూ తమ పిల్లలను ఇద్దరినీ కష్టపడి చదివించారన్నారు. మౌనిక పట్టుదలతో చదివి ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జి టిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఆమె ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలుపుతూ ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది రవి, చెడపంగు వెంకటేశ్వర్లు, కలకొండ పెద్ద చంద్రయ్య, చింతిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాల్వలో గల్లాంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

*మిర్యాలగూడ, అక్టోబర్ 14 ప్రభాతవార్త*

ఈనెల 13న మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం సమీపంలోని సాగర్ ఎడమకాల్వలో గల్లాంతైన పొడకంటి వెంకటాచారి మృతదేహం సోమవారం గరిడేపల్లి దగ్గరలోని పెద్దకాలువలో సోమవారం లభ్యమైంది. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికితరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపారు.



## హుజూర్ నగర్ వార్త

## అంగరంగ వైభవంగా శివ పార్వతుల రధోత్సవం

*మేళ్లచెరువు అక్టోబర్ 14 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం సందర్భంగా తరతరాలుగా అనాదిగా వస్తున్న మూడు రోజుల జమ్మి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మేళ తాళములతో, భజన కోలాటములతో శివ పార్వతుల రధోత్సవం, గ్రామోత్సవం, జమ్మి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ పుర వీధుల్లో ప్రతి ఇంటి నుంచి శివ పార్వతులకు కొబ్బరికాయలు, ఊదుబత్తీలు, పూలు, పండ్లు సమర్పించి గ్రామ ప్రజలంతా శివ పార్వతుల రధోత్సవ కార్యక్రమాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివధనుంజయశర్మ, ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ఆలయ ధర్మకర్తలు, అబివృద్ది కమిటిల సభ్యులు, గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు.

## వాసవి వనితా క్లబ్‌ల గవర్నర్‌గా రాచకొండ విజయలక్ష్మి

*నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త*



వాసవి వనితా క్లబ్‌ల గవర్నర్‌గా 2025 సంవత్సరానికి నేరేడుచర్లకు చెందిన రాచకొండ విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సోమవారం తెలిపారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, మాజీ గవర్నర్ వంగవీటి గురుమూర్తి ఎన్నికల అధికారిగా వ్యవహరించి మట్టపల్లిలో నిర్వహించిన ఎన్నిక సమావేశంలో ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ప్రస్తుతం వైస్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న విజయలక్ష్మి గతంలో మొట్ట మొదటిగా నేరేడుచర్ల వనితా క్లబ్ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు నిర్వహించి అనంతరం జోన్ చైర్మన్‌గా, రీజియన్ చైర్మన్‌గా, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారిగా, వికాస తరంగిణి నేరేడుచర్ల జిల్లా శాఖ అధ్యక్షురాలిగా, ఆర్యవైశ్య మహా సభ జిల్లా ఉపాధ్యక్షురాలిగా, జిల్లా కార్యదర్శిగా పని చేశారు. . ఆమె గవర్నర్‌గా ఎంపిక కావడం పట్ల స్థానిక ఆర్యవైశ్య సంఘం, వాసవి వనితా క్లబ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, అక్టోబరు 14 ప్రభాతవార్త :*

జనగామ మండలం చౌడారంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో భర్తీచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు విద్యార్హతలు 7వ తరగతి చదివి ఉండాలని, వీరి వేతనం రూ.9,750 ఉంటుందన్నారు. ఈ పోస్టుకు జనగామ మండలానికి చెందిన అర్హత గల మహిళా అభ్యర్థులు ఈనెల 17వ తేదీ సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9010931250 / 8985027380 నంబర్లను సంప్రదించాలన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చేరుకున్న సీఎంకప్ క్రీడాజ్యోతి...

-ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
-హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన టార్చ్ ర్యాలీ...
-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
-జెండా ఊపి క్రీడాకారుల టార్చ్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే..

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపలి

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. సోమవారం జిల్లాకు వచ్చిన క్రీడాకారుల ర్యాలీ గురించి ఆయన మాట్లాడుతూ సీఎం కప్ గురించి గ్రామీణ ప్రాంత యువతకు అవగాహన కల్పించి, గ్రామీణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, క్రికెట్, ఫుట్‌బాల్ అంశాలలో ఈనెల 21వ తేదీ నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని మన జిల్లాకు క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. మన జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులు తయారు కావాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో మన రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. క్రీడలపై అవగాహన కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్టోబర్ 3వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వపరంగా క్రీడాకారులకు ఒక బస్సును ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో అవగాహన కొరకు తిరుగుతూ ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రావడం జరిగిందని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి గ్రామ మండల, జిల్లా స్థాయిలో జరుగనున్న క్రీడా పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడా కారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుంది కాబట్టి జిల్లాలోని క్రీడాకారులు సీఎం కప్పు క్రీడల్లో పాల్గొనేందుకు సన్నద్ధమై గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు దేశ స్థాయి వరకు పెరిగే విధంగా సీఎం కప్పు ద్వారా ప్రభుత్వపరంగా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. భూపాలపల్లి ర్యాలీ అనంతరం ములుగు జిల్లాకు బయలుదేరి వెళ్లిన క్రీడాకారుల టార్చ్ ర్యాలీ. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి జైపాల్ నాయక్, డీఎస్పీ సంపత్ రావు, సిఐ నరేష్ కుమార్, నోడల్ అధికారి మధు, హకీంపేట స్పోర్ట్స్ అధికారి రతన్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ స్పోర్ట్స్ పరిపాలన అధికారి ఎవన్ గోకుల్, ఖమ్మం అథ్లెటిక్ అకాడమీ కోచ్ ఎం.డి గౌస్, పిఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ అర్జీలు సకాలంలో పరిష్కరించండి

## జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదులను విభాగాల వారీగా అధికారులకు వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటి వరకు ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను అన్ని విభాగాల వారీగా ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్‌లపై సమీక్షించి ఆయాశాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్‌ఈలు ప్రవీణ్ చంద్ర, కె.రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజిరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్, కుమార్ గౌడ్, ఇన్‌ఛార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు సిహెచ్‌సిని బాగుచేయండి

గూడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త

రోగులకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యం రాజ్యమేలుతున్న గూడూరు సిహెచ్‌సిని బాగు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎంసిపిఐయు గూడూరు మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం స్థానిక తహసిల్ కార్యాయంలో ఆ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ మండలమైన గూడూరులో ఉన్న సిహెచ్‌సిలో ఏడుగురు వైద్యులు ఉన్నప్పటికీ వారు వంతుల వారీగా డ్యూటీలు చేస్తూ ప్రజలకు సక్రమంగా అందుబాటులో ఉండడం లేదని వారు తమ వినతిపత్రంలో ఆరోపించారు. ప్రస్తుత సీజన్‌లో విష జ్వరాల బారిన పడుతున్నవారి సంఖ్య ఎక్కువగా ఉండి ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం క్యూ కడుతున్నారని, సమయానికి డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని, అదేవిధంగా టెస్టుల కిట్టుల పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో లేక జ్వర పీడితులు పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారన్నారు. గూడూరు సిహెచ్‌సిలో బెడ్స్ సరిపోక కొన్ని సందర్భాల్లో ఒకే బెడ్‌ను ఇద్దరు, ముగ్గురు రోగులు పంచుకోవాల్సి వస్తున్నదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తరచుగా ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నప్పటికీ డాక్టర్ల పనితీరు మాత్రం మారడం లేదని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి గూడూరు సిహెచ్‌సిలో పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని, టెస్టు కిట్లు అందు బాటులో ఉంచాలని, డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంసి పిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, బండారి సత్యం ఉన్నారు.



# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

## : విద్యుత్ ఏఈ సింధు

నెల్లికుదురు,అక్టోబర్ 14, ప్రభాతవార్త

విద్యుత్ సంబందిత విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని నెల్లికుదురు సెక్షన్ విద్యుత్ ఏఈ



సిందూ సిబ్బందికి సూచించారు.సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు నూతన జె లింగారెడ్డి లైన్ ఇన్సు పెక్టర్‌గా,మంగీలాల్,బైరుపాక వెంకన్నలు లైన్‌మెన్లుగా విధుల్లో చేరగా వారికి సంబందిత పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసీ..327 డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె పాష,ధరావత్ సికిందర్,పి నాగరాజు,కార్యనిర్వాహణ కార్యదర్శి పసుపులేటి మధు,సునీల్,జాంగిర్ పాష,బంధు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

నర్సింహులపేట,అక్టోబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అనుమతులు లేకుండా ఆకేరువాగు పరివాహక ప్రాంతాలైన కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, అక్కిరాల గ్రామాల నుండి ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ అన్నారు.సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుకను తొలుకొవడానికి ప్రభుత్వ అనుమతి అవసరమ న్నారు.అనుమతి తీసుకుంటేనే ఇసుకతను తొలుకోవాలని,ఇందుకు విరుద్దంగా ప్రవర్తించే కేసులు తప్పవని హెచ్చరించారు.

# కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం కోసం వినతి

నడికూడ,ప్రభాతవార్త:

గ్రామాల్లో కోతుల బెడద ఉన్నందున నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో కోతుల బెడద నుండి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని గ్రామంలోని కొంత మంది యువత గ్రామ కార్యదర్శికి గ్రామపంచాయతీలో వినతి పత్రం ఇచ్చారు.కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.గ్రామ



సభలో ఇదే సమస్యను ప్రధాన అంశంగా తీసుకొని గ్రామ పెద్దలతో మాట్లాడి కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కార్యదర్శి కరుణాదేవి తెలిపారు.

# దసరా తిరుగు ప్రయాణికులకు ఆర్టీసి భారీ ఏర్పాట్లు

ప్రభాతవార్త- బాలసముద్రం:

దసరా తిరుగు ప్రయాణికులకు వరంగల్ రీజియన్ నుండి ఆర్టీసి భారీ ఏర్పాటు చేసింది. ఆదివారం మధ్యాహ్నం నుండి సోమవారం రాత్రి వరకు వరంగల్ రీజియన్‌లోని తొమ్మిది డిపోల నుండి 6 రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలకు 2500 బస్సులు పై చిలుకు పంపినట్లు ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డీ.విజయభాసు ప్రభాతవార్త తెలియజేశారు. సుమారు నాలుగు లక్షల పైచిలుకు ప్రయాణికులు రవాణా సౌకర్యం పొందినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకంని ఉపయోగించు కోనుటలో ఆర్టీసి సహకరించినట్లు తెలిపారు. ఆర్డినరీ బస్సులు మొదలు ఏసీ బస్సుల వరకు ప్రయాణికులందరు అధిక సంఖ్యలో ప్రయాణించి ఆర్టీసిని ఆదరించినట్లు



రీజినల్ మేనేజర్ డీ.విజయభాను తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రయాణ సౌకర్యంలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు పూర్తిగా సహకరించి గత రెండు రోజుల నుండి డబుల్ డ్యూటీతో పాటు హైదరాబాద్ రూట్‌లో ఒక్కొక్క డ్రైవర్ కండక్టర్ మూడు ట్రిప్పులు డ్యూటి చేసి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బాగా కష్టపడ్డారని వారికి భోజనం ఏర్పాట్లు కూడా చేశామని వారికి ప్రత్యేక శుభాకా ంక్షలు డి.విజయభాను తెలిపారు. వారితో పాటు తిరుగు ప్రయాణంలో పూర్తిగా బస్టాండ్‌లో ఉండి రవాణా సౌకర్యాలకు ఎప్పటి కప్పుడు మెరుగుపరుస్తూ పూర్తిగా సహకరించిన డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, డిప్యూటి రీజినల్ మాధవరావు(మెకానికల్)లతో పాటు తొమ్మిది డిపో మేనేజర్లు, సూపర్వైజర్లకు, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర బొగ్గు గనుల మంత్రి

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీభద్రకాళి దేవస్థానాన్ని కేంద్ర బొగ్గు గనుల మంత్రి గంగపురం కిషన్‌రెడ్డి సందర్శించారు. అలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, ప్రధాన అర్చకులు శ్రీభద్రకాళి శేషులు పూర్ణకుంభం మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రదక్షణ చేసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు కిషన్‌రెడ్డికి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతం ఈవో సిబ్బంది అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రావు పద్మ, గంట రవికుమార్, డా.విజయ్‌చందర్, డా.కళాప్రసాద్, కీర్తిరెడ్డి, మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, సత్యపాల్‌రెడ్డి, ప్రొఫేసర్ సీతారాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

బచ్చన్నపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :



దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జిల్లా సహకార అధికారి రాజేందర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ వేణుగోపాల్, పాక్స్ ఛైర్మన్ పూర్ణచందర్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాల్‌కు ఏ గ్రేడ్ ధాన్యం రూ.2320, బి గ్రేడ్ ధాన్యం రూ.2300, సన్న ధాన్యంకు 2800రేటును నిర్ణయించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని అన్నారు. రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా సీఈవో బాలస్వామి, మాజీ సర్పంచ్ మేకల కవితరాజు, డైరెక్టర్లు సిద్దులు, ప్రభాకర్, కాంగ్రెస్‌పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్‌రెడ్డి, బైరగోని దామోదర్, స్థానిక రాజయ్య, బేజాడి నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, సిద్దారెడ్డి శ్రీను, రాజయ్య, పాక్స్ సిబ్బంది నరేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

దేవరుప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :

మండలంలోని సింగరాజుపల్లి గ్రామం పాలడుగు నవనీత అను మహిళ వంద డయల్‌కు ఫోన్‌చేయగా వెంటనే పోలీస్‌కానిస్టేబుల్ ఎండి.మసూద్ అక్కడికి వెళ్లి జరుగుతున్నటువంటి గొడవ గురించి చుట్టుపక్కవారిని విచారణ చేస్తున్న క్రమంలో మేడ నగేష్ అనే వ్యక్తి పోలీసు విధులకు ఆటంకం పరిచి దుర్భాషలాడుతూ అసభ్యకరంగా ప్రవర్తించిన అతడిపై ఎండి.మసూద్ దరఖాస్తు ఇవ్వగా మేడ నగేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలపరిధిలో ప్రజలు ఎవరైనా పోలీసు విధులకు ఆటంకం కలిగించినట్లయితే వారిపై కఠినచర్యలు తీసుకోబడునని తెలిపారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

-ఏసీపీ పార్థసారథి

బచ్చన్నపేట, అక్టోబరు 14 ప్రభాతవార్త :



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఏసీపీ పార్థసారథి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి ఏసీపీ మాట్లాడుతూ దసరా పండగలో భాగంగా దబ్బగుంటపల్లిలో జరిగిన వివాదంపై విచారణ చేపట్టినట్లు కులంపేరుతో దూషించిన వారిపై అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు, దీంతోపాటుగా కొద్వటూరులో గత కొద్దిరోజులుగా పానాది విషయంలో జరిగిన వివాదంపై గ్రామ పెద్దల సమోంలో సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని, లేనిపక్షంలో ఇరువురిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పలు గ్రామాల్లోను గల సీసీ కెమెరాలను నిరంతరం పనిచేసే విధంగా మాజీ ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ హమీద్, పోలీస్‌సిబ్బంది పలు వివాదాస్పద కేసులపై వచ్చిన గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, అక్టోబరు 14 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ఎన్నుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులుగా పంతం రేణుక, కాడవేని హైమ, రంగుశ్రీను, కౌడగాని సోమనర్సయ్య, బాసిపాక ఎల్లయ్యలను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా నిజమైన లబ్ధిదారులను పేద, బడుగు బలహీనవర్గాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎన్నుకున్న సభ్యులు తెలియచేశారు. ఈకార్యక్రమంలోగ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కోశాధికారి ఎస్సీ, బీసీ మైనార్టీ కిసాన్‌సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్స్‌ల ధర్నా

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండ ములుగు రోడ్డులోని వరంగల్ 2వ బ్రాంచ్ ఎల్ఐసి కార్యాలయంలో పెంచిన ప్రీమియం రేటులకు తగ్గించిన కమీషన్‌కు పెంచిన ఇన్సురెన్స్ ధరలకు వ్యతిరేకంగా ఈ రోజు ఏల్ఐసి ఏజెంట్లు మధ్యాహ్నం లంచ్ సమయంలో ఐఆర్‌డిఏఐ నిర్ణయాలను ప్రదర్శన చేసి నిర్ణయాలను వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి 1964 లియాఫి యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు పబ్బా రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐఆర్‌డిఏఐ నిర్ణయం ఏజెంట్లకు పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. తక్షణమే ఐఆర్‌డిఏఐ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి అశోక్, రాజిరెడ్డి, రవీందర్‌రావు, యాకయ్య, కుమారస్వామి, శ్రీను, తిరుపతి, సురేందర్, కోటేశ్వరరావు, రమేష్, బిక్షపతి, రాజేందర్, రవిబాబు, శ్రవణ్, వెంకటేశ్వర్లతో పాటు సుమారు 100 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఆధ్వర్యంలో సమావేశము

ప్రభాతవార్త- బాలసముద్రం:

నేడు తెలంగాణ ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో రెండు గంటలకు ముస్లిం, మైనార్టీ హాల్ ములుగు రోడ్డు నందు సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అధ్యక్షుడు గోధుమల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశమునకు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన అన్ని రంగాల వాళ్లు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొనాలని, ఈ సమావేశ:లో ఉద్యమకారుల భవిష్యత్ కార్యచరణపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అధ్యక్షుడు గోధుమల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యమకారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని గోధుమల కుమారస్వామి కోరారు.

## ఈ వానకాలం ధాన్యం సేకరణపై ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం బాగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** సోమవారం ఆయన వానకాలం ధాన్యం సేకరణకు సంబంధించి సమాచారం, ఫిర్యాదుల స్వీకరణకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఈ వానకాలం ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన 24 గంటలు పనిచేసే ఫోన్ నెంబర్ 9963407064 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కంట్రోల్ రూం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే విధంగా రెండు విడతలలో విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించడం జరిగిందని ఈ కంట్రోల్ రూంలో వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పనిచేస్తారని స్పష్టం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఏర్పడిన లేదా ఎక్కడైనా ధాన్యం కొనుగోలు జరగకపోయిన వెంటనే కంట్రోల్ రూంకి ఫోన్ చేసి తెలియజేయవచ్చని సంబంధిత అధికారులతో ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ, కొనుగోలుకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 180042500333 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

నకిరేకల్ 14 ప్రభాతవార్త



నకిరేకల్ మండలంలోని చీమలగడ్డ తాటికల్ పిఏసిఎస్ మరియు ఐకెపి సెంటర్లు ప్రారంభించి ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించి రైతులను కొనుగోలు విషయంలో ఏలాంటి ఇబ్బందులు పెట్టకుండా శరవేగంగా ధాన్యం కొనాలని చెప్పే సిఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరియు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశానుసారం సోమవారం పిఏసిఎస్ సెంటర్లను మరియు ఐకెపి సెంటర్లను ప్రారంభించారు. రైతులందరు మీ ధాన్యాన్ని నకిరేకల్ పిఏసిఎస్‌కు తీసుకవచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఏ గ్రేడ్‌కు రూ.2320, బి గ్రేడ్‌కు రూ.2300 సన్నధాన్యానికి రూ.2320 మరియు 500 బోనస్‌గా ఇవ్వడం జరిగింది. సన్న ధాన్యానికి వేరే కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న రోజుల్లో రైతులు సన్న ధాన్యానికి మొగ్గు చూపాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్‌లో ఏలాంటి అవకతవకలు జరగకుండా ప్రత్యేకంగా తహసీల్దార్ మరియు నేను గాని పిఏసిఎస్ ఛైర్మెన్ అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ చేస్తారు. ఈ సెంటర్లు రైతాంగంతో పాటు మిల్లర్లతో కూడా మాట్లాడి ధాన్యన్ని త్వరగా విక్రయించే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు, సిఈఓ జగన్మోహన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి జాన్మియా, అసిస్టెంట్ రిజైర్నర్ నాగేశ్వరరావు, మానిటరింగ్ ఆఫీసర్ జమీల్, తహసీల్దార్ టిపిసి నాగరాజుగౌడ్, రైతులు పాల్గొన్నారు.

# పట్టణస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార వేగాన్ని పెంచాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

శనివారం నాటికి మండల, గ్రామ వారీగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల జాబితా సిద్ధం చేయాలి

ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన చోట లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

గ్రామీణస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం బాగున్నప్పటికి పట్టణస్థాయిలో దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్లు. ఆర్డివోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన ఎల్ఆర్ఎస్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై ఆర్డివోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కొండమల్లేపల్లి వంటి గ్రామీణ మండలంలో గత వారం వెయ్యి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని వారిని స్ఫూర్తిగా తీసుకోని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో దరఖాస్తుల పరిష్కారం వేగం పెంచాలని వీటి విషయంలో నిర్లక్ష్యం చూపిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఇరిగేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ సమన్వయంతో ఒకచోట కూర్చోని దరఖాస్తుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని చెప్పారు. 2014కు ముందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చి బ్యాంకుల్లో మార్టిగేజ్‌లో ఉండి రిలీజ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల లబ్దిదారుల జాబితాను మండలాలు, గ్రామాల వారిగా శనివారం లోపు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ, మున్సిపాలిటీ వార్డుల వారిగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన చోట పారదర్శకంగా లబ్దిదారుల గుర్తింపు పూర్తి చేయాలని, 10 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వర్షాలకు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వర్షం వస్తే తక్షణమే టార్పాలిన్లు కప్పాలని ఎట్టి పరిస్థితులలో



వర్షానికి ధాన్యం తడవకూడదని ఈ విషయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ధాన్యం లారీలో లోడ్ అయ్యే వరకు రైతులు అక్కడే ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఇంకా బాగా పనిచేసి ధరణి దరఖాస్తులను పూర్తి చేయాలని ప్రత్యేకించి తిరుమలగిరి సాగర్‌లోచ చేపట్టిన పైలట్ ప్రాజెక్టు కింద సర్వే, సబ్ డివిజన్ రికార్డు వంటి పనులన్నింటిని నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఇన్‌చార్జి ఆర్‌డిఓ శ్రీదేవి, దేవరకొండ ఆర్‌డిఓ శ్రీరాములు, చండూర్ ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గృహ నిర్మాణశాఖ పిడి రాజ్‌కుమార్ తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకోని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాతదులు భూ సమస్యలు భార్యభర్త మధ్య విబేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారుతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకరమైన చర్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతువేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి ధాన్యం ఎం.ఎస్.పి. ధర ఏ గ్రేడ్ రకానికి 2320, సాధారణ రకానికి 2300 రూపాయలుగా ప్రభుత్వం ఇస్తుందని, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందిస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రేషన్ కార్డుల లబ్దిదారులకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రం త్వరగా ప్రారంభించాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్ల సజావుగా సాగేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి, ఏఈవో గిరి బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, వైస్ ఛైర్మన్ బొంతల అంజిరెడ్డి, సింగిల్విండో మాజీ ఛైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, డైరెక్టర్లు గడ్డం సత్తిరెడ్డి, టేకుల కవిత అంజిరెడ్డి, మామిడి శ్రీరాములు, ఏదుళ్ల అజిత్ రెడ్డి, మేడిస్వామి, సీఈవో బొంతల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, నాయకులు అంతటి పారిజాత నర్సింహాగౌడ్, కొంపల్లి వెంకట్ రెడ్డి చీమల వీరేశం, గోలి గణేష్, మూరగోని యాదయ్య, ఏనుగు సుధాకర్‌రెడ్డి, దేశబోయిన నర్సింహా, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, గోలి నరేష్, అంశల శ్రవణ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.